

ఇక జీవితానికి గమ్యమేమిటన్నది నీ ప్రశ్న. 'ఆనందించడమే'నని దానికి సమాధానం.
'ఆ ఆనందించడానికి మార్గమేది?' అని మళ్ళీ నీ ప్రశ్న. పెద్దలు నడిచిన దారి అని దానికి సమాధానం.
'ఆ దారి చూపేదెవరు?' అని నీ ప్రశ్న. 'అతడే నీ గురువని' దానికి సమాధానం.
'ఆ గురువెలా దొరుకుతారు' అని మళ్ళీ నీ ప్రశ్న.
'నీవు నిజంగా దారిని కోరినపుడు' అని దానికి సమాధానం.
ఈ సమాధానాలను సావధానంగా పొంది
సంతోషాన్ని రుచి చూడటానికే ఇయ్యబడింది మానవజీవితం.
ఆ రుచి చూడబడిన సంతోషంలో నిలబడగలగడమే మానవజీవితానికి పరమావధి.
దానికి కావలసిన సాధనాలు రెండు.
ఒకటి - దృఢసంకల్పం. రెండు ఆ సంకల్పానికి కార్యరూపమిచ్చేందుకుగాను తరగని శ్రద్ధ.
ఈ రెండూ మనందరికీ చక్కగా అలవడాలని ఆశిస్తూ...
నూతన సంవత్సర శుభ ఆకాంక్షలతో...

... గురుకృప

శ్రీసచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ్‌కీ జై ! సద్గురు శ్రీసాయినాథుని శరత్‌బాబూజీకీ జై !!

మనిషి దైవంగా పెరగడం బాబా మతం!



O God Beautiful O God Beautiful

# గురుకృప

జన్మదినోత్సవ సంచిక



## బాబా దగ్గరకు మనం ఏ గమ్యం పెట్టుకొని రావాలి?

భక్తుడు : బాబా అనుభవం పొందాలనే కోరిక దృఢంగా ఉండాలా?

గురువుగారు : దృఢంగానే ఉండాలి.

భక్తుడు : మరి ఆ కోరికే లేనప్పుడు ఏం చేయాలి?

గురువుగారు : ఇంకేం కోరికల వల్ల మనం ఇక్కడకు వస్తున్నాం అని ఆలోచించుకోండి. ఎందుకోసం వస్తున్నాం? ఏమి సాధించడానికోసం వస్తున్నాం? గురువుగారి దగ్గరకు అసలు ఎందుకు పోతున్నాం? అసలేమిటి? ఎందుకు పోవాలి? ఒక క్లారిటీ ఉండాలి దాంట్లోనైనా. నెక్ట్స్. కొన్ని కష్టాలొస్తాయి. కష్టాలు తీర్చుకోవడానికోసం పోతున్నాం. క్లారిటీ. ఆ క్లారిటీ అయినా పెట్టుకో. ఆ క్లారిటీ పెట్టుకున్నప్పుడేమిటి? ఆ క్లారిటీలో నుంచి, ఆ లెవెల్లో నుంచే మనం మాట్లాడాలి. ఎదుటివారికి చెప్పేటపుడు మెట్ట వేదాంతాలు చెప్పకూడదు. మనకు సూట్ కాదది. నేను కష్టాలు తీర్చుకోవడానికోసం పోతున్నానయ్యా, నేను చాక్లెట్లు కోసమే పోతున్నాను. ఐడికి కాదు నేను వెళ్ళేది. నాకు ఈ మిగతా విషయాల్లో పెద్ద మార్పులు తెచ్చుకోవాలని నాకేమీ లేదు. గురువుగారు వంద చెప్తారు. దానికేముందిలేగానీ, మేము వెళ్ళేది మాత్రం దానికే! మొన్న ఎవరో అన్నారట హైదరాబాద్‌లో సత్సంగంలో... గురువుగారి దగ్గరకు మేము పోతున్నామనంటే, మేము మా కష్టాలు తీర్చుకోవడానికోసం, మా పనులు అవుతాయని పోతాంగానీ, ఈ కులాలు, మతాలు ఈ లోపలుండే అడ్డుగోడలు. ఇవన్నీ కాదులే. మాకు కులం మీద ఇది ఉంది. మాకు మతం మీద ఉంది. అవన్నీ మేము పోగొట్టుకోలేము. మాకు అవన్నీ ఇంపార్టెంటే అని. వాళ్ళకి క్లారిటీ ఉంది. నిజంగా అప్రిషియేట్ చేస్తాను వాళ్ళను. మనమేంటి సత్సంగాలు చేసేది ఇక అప్పుడు? కాబట్టి మనం మామూలు ఆర్డినరీ సాయిడివోటీ క్రింద. బాబా రకరకాల మిషల మీద తన దగ్గరకు రప్పించుకునేటువంటి, ఆ చూసుకొని పోయేవాళ్ళలాగానే ఉన్నాం మేము. బాబాను చూసి కాదు అనే అవగాహనైనా కలగాలి. అపుడు మనమీద మనకు ఉండే భ్రమలు పోతాయి. నేను ఆ లెవెల్లో ఉన్నాను, ఈ లెవెల్లో ఉన్నాను అని. ఏ లెవెల్లోనూ లేవు. ఆ లెవెల్లోనే ఉన్నావు. కాదంటావా, ఎందుకోసం వస్తున్నావు? ఎందుకోసం వస్తున్నావో తెలిస్తే... compare, we can compare notes. పొందుతున్నామా, లేదా? పొందడం లేదంటే ఎందుకు పొందడం లేదు? నా అసమర్థతా? ఆయన అసమర్థతా? అని కంపేర్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అది లేనప్పుడు రొటీన్‌గా, తంతులాగా ఏదో వస్తున్నాం, పోతున్నాం. ఉదయం లేచి చాలామంది ఇళ్ళలో సుప్రభాతం చదువుతున్నట్టు. పన్నెండైనా, ఒంటిగంటైనా వాళ్ళకు వచ్చిన సుమతి శ్లోకం అదే... ఇప్పుడైనా చదువుతాం అనుకుంటారంతే. అట్లాగే గురుపూర్ణిమైతే శిరిడీకి రావడం. విజయదశమైతే అట్లా వెళ్ళేసి రావడం... రొటీన్ అయిపోయింది.



భక్తుడు : ఇంటెన్సిటీ తక్కువ ఉందనుకోండి.

గురువుగారు : ఇంటెన్సిటీని పెంచుకోవడానికోసం ప్రయత్నం చేయండి. ఎందుకు ఇంటెన్సిటీ తగ్గుతోంది? ఒకప్పుడు ఇంటెన్సిటీ ఉండి ఇపుడు ఇంటెన్సిటీ ఎందుకు తగ్గింది?

భక్తుడు : ఒకవేళ తక్కువ ఇంటెన్సిటీతోనే వచ్చారనుకోండి.

గురువుగారు : పెంచుకోవడానికోసం ప్రయత్నం చెయ్యి. మిగతా వాటిలో పెంచుకోవడం లేదా ఇంటెన్సిటీని?

భక్తుడు : మనం చేసే యాక్షన్సేనా?

గురువుగారు : ఆ, మనం చేసే యాక్షన్సే వాటికి ఎవ్వరూ చెప్పక్కర్లేదు. సిగ్గు అక్కర్లేదు. మన మాటలు కాదు, మనలను గురించి మనకొచ్చేటువంటి భావన కాదు. మన గురించి చెప్పేటువంటిది. మనం ఏమి చేస్తున్నాము? గురువుగారంటే నాకెంత ప్రేమంటే ఆయన్ను చూడకుండా నేను బ్రతకలేనయ్యా అని చెప్తాము. రెండు సంవత్సరాలకి కూడా చూడము. మన మాట. మనం ఏం చేస్తున్నాము? మన చేతే మనకు కొలబద్ద. నేనందుకనే ఎప్పుడూ చెప్పేది. నేను మాటను ఎప్పుడూ పట్టించుకోను. నా దగ్గరకొచ్చి మీరంటే నాకంత ప్రేమ, ఇంత భక్తి అంటే ఇంత కూడా చెవికెక్కించుకోను. ఏం చేస్తున్నావు నువ్వు? మీరు కూడా అంతే. నేను మీకు అవి చేసాను. ఇవి చేసాను అనడం కాదు, ఏం చేసాను అని చూసుకోండి. యాక్షన్ నావైపు నుంచైనా అంతే, మీవైపు నుంచైనా అంతే. నేను మాటలు చెప్పడం లేదు. అదే కంప్లైంట్. మాట్లాడరు అని.

– శ్రీబాబూజీ



వారికి జ్ఞానాన్ని బోధించడానికి వచ్చి, ఆ యువ సన్యాసి చెంతన అంతులేని విజ్ఞానాన్ని సముపార్జించుకున్న పండితులకు సాక్షాత్తూ 'దక్షిణామూర్తి'గానే శోభించారు స్వామి. మా గురుదేవులు శ్రీబాబూజీ – స్వామివారిని "సజ్జన హృదయ పీఠాధిపతి"గా అభివర్ణించారు. పీఠాధిపతిగా వ్యవహరించడం ఎన్నో కట్టుబాట్లు, నియమాలతో కూడిన కఠినమైన కార్యం. నిజానికి ఒక విత్తనం భూమిలో పాతిపెట్టబడినపుడు ఎంతటి ఉక్కపోతకు గురి అవుతుందో మరల అంతే బలంగా, మొక్కగా ఎదిగి, వృక్షమై ఎందరో జీవులకు విశ్రాంతి ధామంగా విలసిల్లుతుంది. పరమాచార్యస్వామివారు అలా భగవంతునిగానూ, గురువుగానూ జ్ఞానాన్ని ఓ వంక పంచుతూ, ఆర్తుల కష్టాలను హరించి భగవంతుని వైపు అడుగులు వేయించిన ఆనంద స్వరూపంగా సజ్జన హృదయాలను పాలించారు. బిడ్డల కోసం పరితపించిన జీవులకు బిడ్డలనిచ్చారు. తల్లీ తండ్రిలేని పిల్లలకు సర్వమూ తానే అయి, 'ఆజ్ఞా'పించగలిగిన స్థాయిలో ఉండి కూడా ఇతరులను 'అడిగి' మరీ ఆ పిల్లల అక్కరలన్నీ తీర్చేవారు. వారి కష్టాల్లో తాను తోడుగా ఉన్నట్లు వారికి అనిపించేదంటే, ఇక ఆ ప్రేమమూర్తి యొక్క అనుగ్రహానికి మేర ఎక్కడని చెప్పగలం. **సర్వసంగ పరిత్యాగికి సమాజమంతా సంసారమే! సర్వజీవుల్లో దైవాన్ని దర్శించగలిగిన వానికి ప్రతీకష్టమూ నివేదించవలసిన ప్రార్థనే!**

ఒక చిరుద్యోగం కోసం ఆర్తిగా ఆశ్రయించిన వానిని, సాధనా ప్రస్థానంలో సందేహంతో ఆశ్రయించే సాధకునికి, దేశాన్ని పాలించే ప్రధానమంత్రి, దేశాలకు రాజులు, యువరాజులు, రాణులు, విద్యాధికులు, దేశ, విదేశ రాయబారులు ఇలా అందరి ఆశలను సమంగా చూడగలుగుతూ, తమ అత్యాశ్రమాన్ని విడవకుండా, ఇంకా ఇంకా తమ నియమ, నిష్ఠలకు అంకితమవుతూ వారి గురుపరంపరకు వన్నె తెచ్చి షష్ట్యబ్దిని (అరవై వసంతాలు) సమున్నతంగా సాగించిన వారి స్మరణకు పతాకంగా వజ్రోత్సవాలు జరుపుకోవలసిందే. గురువు గుప్తంగా వస్తాడు. చుక్కల్లో చంద్రునిలా శోభిస్తాడు. చల్లటి అనుగ్రహ వెన్నెల కురిపిస్తాడు.. మనం చేయవలసిందల్లా ఆస్వాదించడమూ, ఆ అడుగుజాడల్లో నడవడమూ, అంతే! సర్వులకు సద్గురు చరణ ప్రాప్తిరస్తు... శుభం భవతు!!

***– గురుకృప***

పిడకలేరుకోవడానికి పరిమితమైపోతున్న ప్రతీ సాయిభక్తుడిని తట్టిలేపి, చేయిపట్టి నడిపించి,
ఆ ఒక్కడుగు మనం వేయాలని తపించే స్వాప్నిక సౌరభం శ్రీబాబూజీ.
**– గురుకృప**




సంపుటి : 27
సంచిక : 1



జన్మదిన సంచిక
1 జనవరి 2024

గురుకృప





# సాయివంటి దైవంబు లేడోయి... లేడోయి...

ప్రజలందరి నోట సాయినామం పలకాలి!
సర్వత్రా సాయిరూపం రంజిల్లాలి!
ముజ్జగాలు సాయి మహిమతో ముప్పిరిగొనాలి!
సాయిపద రవళులు మన హృదయకుహరంలోని నిశ్శబ్దనిశీథిలో
ప్రతిధ్వనించాలి. ప్రణవనాద వీచికల్లా సాయిజ్ఞానసౌరభాలు
సర్వత్రా వ్యాపించాలి. ఆ సుజ్ఞానసౌరభాల ఆస్వాదనలో
మన మనసులు మత్తెక్కాలి!
సాయి ప్రేమామృతధారలు అంతటా నిరంతరం వర్షించాలి!
ఆ ప్రేమామృతధారలలో తడుస్తూ, ఆ జ్ఞానసౌరభాల మత్తులో
ఆనందంగా నర్తిస్తూ 'సాయివంటి దైవంబు లేడోయి లేడోయి!'
అని అందరూ ఏకకంఠంతో గానం చేయాలి!
అదే నా ఆశ, ఆశయం, ఆకాంక్ష! అదొక మధురస్వప్నం.
ఆ స్వప్నసాఫల్యం కోసం శ్రీసాయినాథుని అనన్యప్రేమతో ఆర్ద్రతతో
ప్రార్థించడమే మనం చేయగలిగింది, చేయవలసింది. – శ్రీబాబూజీ

## లోపలి పేజీలలో



పథగామి – గురుకృప 4
స్వాధ్యాయము, సత్సంగము.. – గురుకృప 8
వెలుగు వైపు పరుగు.. – గురుకృప 10
11 గురుదేవుల అనుగ్రహభాషణం – సాయిపథం
21 హృదయ నివేదన... – సుప్రజా మనోహర్
27 గురుకృపాలహరి – గురుకృప

నిర్వహణ : గురూజీ ఆశీస్సులతో – గురుబంధువులు

GURUKRUPA
Printed at : Ramakrishna Printers, Visakhapatnam. Web : www.gurukrupa.info



# పథగామి

ప్రతి ఉదయం క్రొత్త జన్మ. Presentలో ఉండాలి. అదే మనకు భగవంతుడు ఇచ్చిన ప్రెజెంట్. Don't Postpone అన్న సూక్తిలోని రహస్యం, గుహ్యం, సులువు, మార్గం దర్శించామా? నిన్నటి పనులు ఏమీ మిగలకపోతే మరు రోజు కొత్త రోజు, లేకపోతే నిన్న ఆపిన పని మొదలు పెట్టే నిన్నటి రోజు. అందుకే ఏరోజు పని ఆ రోజు, ఎప్పుడు చేయాల్సిన పనిని అప్పుడే చేయాలి అన్న మాటలలోని అంతరార్థం. ఈ అర్థం తెలుసుకుని, పాటించిన వారే సాధనలో వున్నవారవుతారు. లేకపోతే తెలిసిన వారవుతారు. ప్రతి ఉదయం క్రొత్త జన్మ అనే భావనతో సాగే దివ్యమైన సాధన! ఇది దైనందిన సాధనగా మారితే మనిషి జీవితము ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటుంది.

ప్రాతఃకాలము నిద్ర మేల్కొనగానే ఈ సాధన చెయ్యటం ఆరంభించాలి. అంటే నిన్నటివేవి ఉండకూడదు. రేపు చేద్దాం అనుకునే మనకు రేపు ఉంటాం అని తెలుసా? అంటే సందేహమే కదా! ఇట్టి ఆలోచన ఎవరికీ వస్తుంది అంటే జీవితం పట్ల, దైవం పట్ల అవగాహన వున్నవారికే. ఈ జీవితం దేవుడు ఇచ్చిన వరం. ఎందుకు ఈ జీవితంలోకి వచ్చింది? సద్గురువుని తెలుసుకో. మన చేతలతో మనల్ని దైవంగా ఎదిగించడానికి.. అన్న పూర్ణ-అవగాహనతో, గురువు చెప్పినవి పాటించే వారే, సద్గురుపథంలో వున్నవారవుతారు.

“ఈరోజు నేను క్రొత్త జన్మను పొందాను అన్న భావనతో సాధన ప్రారంభించాలి. ఈరోజే నాది కనుక నాకు లభించిన ఈ కాలమును ఎంతో శ్రేష్టమైనదిగా వుపయోగించుకొనవలెను” అని భావిస్తూ ఆనాటి దినచర్యను మొదలుపెట్టాలి. తన లక్ష్యము, ఆదర్శము, ఉద్దేశము, కుటుంబ బాధ్యతలు, సామాజిక కర్తవ్యములు ఇలా ఎన్నో అంశములు జీవితముతో ముడిపడివుంటాయి. వాటన్నింటిని కర్తవ్యతాభావముతో నిర్వర్తించేందుకు నిర్ధారిత భావజాలముతో బాధ్యతలు నిర్వహించాలి. సోమరితనము, బద్ధకముతో **(Don't be Lazy.. Sri Sai)** కాలమును వ్యర్థపరచుకోకుండా నిర్ణయించుకున్న లక్ష్యమును చేరుకునేందుకు తీవ్ర పురుషార్థమును ప్రదర్శించాలి. పనులను వాయిదా వెయ్యకుండా తక్షణమే చేసెయ్యాలి. ఎందుకంటే కాలచక్రము నిర్విరామముగా పరుగులుపెడుతూ వుంటుందే తప్ప ఎవ్వరి కోసమూ లిప్తకాలం పాటు కూడా ఆగదు. శరవేగముతో ముందుకుసాగే కాలము తన పనిని తాను చేసుకుంటూపోతుంది. అటువంటి కాలప్రవాహములో మానవుడు సాగిపోతూవుంటాడు. కాలము ఆగదు కనుక తనకు లభించిన జన్మను సార్థకపరచుకొనుటకు





1967వ సం॥ ఒక మహత్తరమైన అనుగ్రహ ఘట్టానికి మైలురాయిగా అభివర్ణించవచ్చు. ప్రకృతి, దైవం, మానవ పరిణామంలో దివ్యత్వపు ఉనికి, ఇలా దైవికమైన అంశాలను విశ్వసించని మనుషులకు జరిగిన కాలాన్ని ‘గుర్తించి’ ఆ సద్గురుతత్త్వాన్ని, విలసిల్లిన దివ్యత్వాన్ని, శోభిల్లిన లీలా వినోదాలను గమనించే అవకాశం ఉండకపోవచ్చు. కానీ చరిత్ర చెప్పే సత్యాన్ని, కాలం చూపిన కరుణా వినోదాన్ని ఎవ్వరైనా అంగీకరించవలసిందే. అదే జరిగింది పరమాచార్యస్వామివారి విషయంలోనూ. సాంప్రదాయక కుటుంబంలో జన్మించినప్పటికీ, వారి తండ్రిగారు పూర్తి అనుష్ఠానపరుడని చెప్పడానికి అవకాశం లేని కుటుంబ నేపథ్యం, మిషనరీ స్కూల్‌లో విద్యాభ్యాసం, బైబిల్ పాఠాలు కంఠోపాఠం, ఆంగ్ల నాటకంలో పాత్రలు ధరించిన విద్యార్థి, ఎటువంటి నియమ, నిష్ఠల నేపథ్యం లేని బాల్యం, ఇవన్నీ ఓ వంక. ఈనాడు ఆ మహాత్ముడు తెలియని ఆస్తికుడు లేడంటే అతిశయోక్తి కాదు. స్వామివారు పీఠారోహణ చేసి అరవై సంవత్సరాలు గడిచింది. శ్రీజయేంద్రసరస్వతి స్వామివారు ఆ సంవత్సరాన్ని పరమాచార్యస్వామివారి పీఠారోహణ వజ్రోత్సవ వసంతంగా ప్రకటించారు. అట్టి పవిత్ర మహోత్సవానికి ఆంధ్రరాష్ట్రం వేదిక కావడం ఎంతో సంతోషదాయకం. ఫిబ్రవరి 13, 1967వ సం॥ స్వామివారు అహోబిలం చేరుకున్నారు. ఆ దట్టమైన అటవీ ప్రాంతానికి దేశం నలుమూలల నుండి పవిత్ర జలాలను గైకొని చేరుకున్నారు భక్తజనులు. భగవన్నామ, హోమ, వేద పారాయణాది, వాద్యములతో ఆ మన్యమంతా మహత్తర శోభను సంతరించుకుంది.

మహాస్వామివారి జీవితాన్ని, ఆ మహితాత్ముని ఆచరణాత్మక జీవన విధానాన్ని మహాసాగరంగా భావిస్తే అందున నీటిబొట్టంత కూడ ఈ శీర్షికలలో పొందుపరచలేకతపోయామంటే అతిశయోక్తి కాదు. గురు అనుగ్రహం ఉంటే పదమూడేళ్ళ బాలుడు పదునాల్గు భువనాలలో పరిపూర్ణునిగా శోభిస్తాడు. అందుకు వారి జీవితమే తార్కాణం. తిండివనం సమీపంలో వందల మంది భక్తుల మధ్య తానూ ఒకడైన ఈ బాలునిపై వారి గురుదేవుల దృక్కులు తేజోపుంజములై వర్షించడము, అనతి కాలంలోనే విదేహులైన వారి గురుదేవుల అడుగుజాడలో బాలుడైన ఆ సన్యాసి కఠినమైన నియమ, నిబంధనల మధ్య నివసిస్తూ, అనుక్షణం నిబద్ధతతో ప్రతీ క్రతువును ఆచరిస్తూ, వారి గురువు పట్ల వారికున్న అనంత ప్రేమను వారి ఆచరణతో వ్యక్తం చేస్తూ ఆశ్రిత జనులకు దైవాన్ని, దైవ సాన్నిధ్యాన్ని దగ్గర చేస్తూ, చివరకు వారి సాన్నిధ్యమే ‘దైవ సన్నిధి’గా అందచేసారు. అరవై సంవత్సరాలలో ఆ పవిత్రపాదాలు ఎన్ని వేల మైళ్ళు ప్రయాణించాయో! అఖండ కావేరి నదీ తీరాన



వెంకటగిరి రాజావారు వారిని ఆహ్వానించడము, స్వామివారికి అవకాశం లేకపోవడము, వయసులో పెద్దవారైన రాజుగారి ఆహ్వానాన్ని ఈసారి మన్నించి రాజావారి పురాతన బంగ్లాలో స్వామివారు చంద్రమౌళీశ్వర సహితులై పావనం చేసారు. వర్షాలు పడుతున్న ఆ సమయంలో స్వామివారు, విడిది మరోచోటుకు మార్చమని పురమాయించడము, కొంత సమయంలోనే పైకప్పు కూలిపోవడం జరిగిపోయాయి.

ఏది సకాలమో, ఏది అకాలమో ఆ జగద్గురు చంద్రునికి తెలుసుకదా! మనతో "నడిచే దేవునికి" భూత, భవిష్యత్, వర్తమానములన్నీ కనులముందే దర్శనమిస్తాయి కదా! వెంకటగిరికి మా అందరి జీవితాల్లో కూడా ఎంతో ప్రాధాన్యత ఉంది. 1977వ సం॥లో మొదటిసారి శిరిడీలో శ్రీసాయిని దర్శించిన మా గురుదేవులు ఉత్తరభారతంలోని పండరీపురం, గాణ్గాపూర్, తాజుద్దీన్‌బాబా సమాధిస్థానము, అనసూయామాత సన్నిధానము, కుంభమేళాలో పాల్గొని తిరిగి వచ్చి వారి తండ్రిగారైన సురేంద్రబాబుగారు ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న వెంకటగిరిలో శ్రీసాయిబాబా ఇంగ్లీషు మీడియం స్కూల్‌ను నెలకొల్పారు. ఏకాంతంలో శ్రీసాయిలో లయించిపోతున్న, వారి మనో సంకల్పాన్ని అనుసరించి ఆ విద్యాలయాన్ని మూడు, నాలుగు సంవత్సరాల తర్వాత మూసివేసారు. వారు వెంకటగిరిలో ఉన్నంతకాలం నిత్య సత్సంగమే! సత్య సన్నిధానమే! ఆనాటి ఆ మధురానుభూతుల వెల్లువలో తడిసిన పెద్దలైన గురుబంధువులు ఎన్నో పిచ్చుకలకు దారాలై శ్రీసాయి, శ్రీబాబూజీ చెంతకు చేరడంలో తోడ్పడ్డారో! ఆ సువర్ణానుభూతులను పంచుకున్న గురుబంధువుల కళ్ళల్లోని మెరుపు ఈనాటికీ మనసుకు హాయినిచ్చేవే! ఇలా వెంకటగిరి అటు పరమాచార్య స్వామివారి రాకతోనూ, మా గురుదేవుల సత్సంగ శోభతోనూ 'అనుగ్రహ'గిరిగా అలరారింది.

వెంకటగిరి నుండి స్వామివారు శ్రీకాళహస్తి రావడము మరియు పుష్పగిరి పీఠాధిపతులైన పెద్దలు అభినవోత్తానంద నరసింహ భారతీస్వామివారితో కలిసి పెన్నా నదీ తీరంలోని ఆశ్రమానికి వెళ్ళడము వారిని గౌరవ సత్కారాలతో కలవడమూ జరిగాయి. తమ విజయయాత్రకు కొనసాగింపుగా స్వామి వారు కడప వేంచేశారు. ప్రేమాభిమానములు, భక్తి కలిసిన కడప ప్రజల స్వాగతాలతో స్వామి వారు అహోబిలంలోని నరసింహస్వామి వారిని దర్శించారు. ఆ రోజుల్లో అనువుగా లేని మార్గంలో కూడా స్వామివారు ఎప్పటిలాగానే పాదచారియై నరసింహుని దర్శనం చేసుకున్నారు. హిరణ్యకశిపుని సంహరించిన తర్వాత రూపమైన ఆ మూర్తిని నవనారసింహులలో ఒక రూపంగాను, ప్రహ్లాద నారసింహునిగానూ కొలుస్తారు.





యథాశక్తి ప్రయత్నించాలి. ఆ ప్రయత్నమే బాబా వేయమన్న ఒక్క అడుగుగా ప్రతిరోజూ ఈ దివ్యమైన సాధన సాగాలి. (మనకు ఎంతో సమయం ఉంది అనుకునేరు, మనకు వున్నది చాలా కొద్ది సమయమే అంటారు శ్రీబాబూజీ.) పుట్టినరోజు పండగ, ఈ రోజు గడచింది, ఈ గంట గడిచింది. మన ఒక ఊపిరి మనల్ని అప్రమత్తం చేస్తున్నాయి... నీవు మృత్యువుకి దగ్గరవుతున్నావు, నీవు చేయవలసినవి చేయడానికి సమయం మించిపోతున్నది అని మనల్ని నిరంతరం అప్రమత్తుల్ని చేస్తున్నాయి.

వర్తమానంలో వర్తిస్తూ ఉండడమే Flow with the Flow, Fall with the Fall. ఈ సాధన మొదలుపెడితే మానవుడికి ప్రతిక్షణము, ప్రతిరోజూ విలువైనదే అన్న భావన దృఢపడుతుంది. కాలమును వృథా చేసుకోకుండా సద్వినియోగపరచుకుని జీవిత గమనములో మున్ముందుకు సాగుతాడు. పక్కా ప్రణాళికతో తన బాధ్యతలను, కర్తవ్యములను నిర్వర్తించేందుకు ఈ సాధన ఇతోధికముగా సాయపడుతుంది. (దీక్షిత్ జీవితమే మనకు ఉదాహరణ). అందుచేత సాధనలో జీవితం భాగం చేసుకున్న సాధకులందరూ ఈ సాధన చెయ్యాలన్న బోధ చరితార్థుల జీవనాలలో వ్యక్తం అవుతున్నది. వారి జీవితమంతా ఈ సాధనను దిగ్విజయముగా అమలుపరచి చరితార్థులై మనకు ఆదర్శంగా నిలిచారు.

బాబా, పూజ్య గురుదేవులు తమ మాటలతో, చేతలతో, ఆచరణతో, తనవారితో అందించిన ఈ మహత్తరమైన సాధనను ఆచరణలో పెడితే సమయము సదుపయోగమవటమే కాదు, సాధకుడు అభ్యున్నతి దిశలో ఉత్తమ స్థాయిని అందుకుంటాడు. అందుకే గురుపథం ప్రగతిపథం, అభ్యుదయ పథం అంటుంది శాస్త్రం. దీనికి మనకు వలసినవి ఏమిటో చూద్దాం. హబీబ్‌కు ఒక భక్తుడు సమర్పించిన విలువైన పోతును, ఒక చోట విడిచి ప్రార్థన చేసుకోవడానికి దూరప్రాంతానికి వెళ్ళాడు. అటుగా పోతున్న హసన్‌బస్రా దానిని చూచి, ఈ మూర్ఖుడికి దీని విలువ తెలియదు. అందుకే ఎవర్నీ కాపలా పెట్టకుండా ఇలా వదిలి వెళ్ళాడు అనుకొని అతను వచ్చేదాక దానికి కాపలా వున్నాడు. అతన్ని చూస్తూనే "నీవు దానికి ఎవర్ని కాపలా ఉంచావు?" అని అడిగితే "మిమ్మల్ని సమయానికి ఇక్కడకు ఎవరు పంపారో వారిని" అన్నాడు హబీబ్. ఆనందంతో హబీబ్‌ని ఆలింగనం చేసుకొని **"ఈ 'విశ్వాసమే' అసలైన కోట – ఈ 'శ్రద్ధే' అసలైన కావలి"** అన్నాడు హసన్ బస్రా. (మనమందరమూ తెలిసిన వాళ్ళమే, జ్ఞానం వున్న వాళ్ళమే. "అంతటా అన్నిటా ఆయనున్నారు" అన్నది తెలిసిన వాళ్ళమే కానీ దీనికి విశ్వాసం తోడు కావాలి. అప్పుడు అదే మన కావలి.)



ఆ శక్తి మీకెలా వచ్చింది. మాకెందుకు రాదు అని అడిగిన శిష్యునితో **"మీరు కాగితాలను నలుపు చేస్తున్నారు, మేము హృదయాన్ని తెలుపు చేసుకుంటున్నాము"** అన్నారు హసన్‌బస్రా. (బాబా ప్రతి రోజూ మధ్యాహ్న భోజనం తరువాత నాణాలు రుద్దుతుండేవారు. ఇది నానాది, తాత్యాది అంటూ). నా యజమాని కడు ఉదారుడు. ఆయన్ను అడగాలంటే నాకే సిగ్గు వేస్తుంది. (నిచ్చెన తెచ్చిన వాడికి రెండు రూపాయలు ఇచ్చిన ఉదారుడు). సకాలంలో ఆయనే సహాయం చేస్తారు అన్న అవగాహనే విశ్వాసంగా నిలవాలి. దీని కొరకు మహాత్ములు ఎన్నో లీలలు చూపారు. "బాబా ప్రతి లీలా ప్రబోధాత్మకమే" అంటారు శ్రీబాబూజీ. దీని నిరూపణ చూద్దామా...తాత్యా ఒకసారి ఒక మందు వేసుకోవాలి. కాని దానికి అనుపానంగా అంజీరా పండ్లు అవసరమయ్యాయి. గ్రామంలో ఎంత విచారించినా ఆ పండ్లు ఎక్కడా దొరకలేదు. తర్వాత అతను దర్శనం కోసం సమాధి మందిరానికి వచ్చాడు. సరిగా అదే సమయానికి దర్శనార్థం వచ్చిన బరోడా మహారాజ్ మహల్సాపతికి అంజీరా పండ్లు ఇచ్చి నివేదన చేయించారు. మహల్సా వాటిని తాత్యాకి ఇచ్చాడు.

దేహబలం, బుద్ధిబలం, ఆత్మబలం ఈ మూడింటి సమన్వయమే శక్తి, శక్తివంతుడు. ఆరోగ్యవంతమైన, దృఢమైన శరీరంలోనే దృఢమైన, స్థిరమైన, శాంతమైన మనసు వుంటుంది. స్థిరమైన మనసు వల్ల ఆత్మబలం, ఆత్మ గౌరవం, ఆత్మాభిమానం రెట్టింపు అవుతాయి. (కార్యసాధనకు అవసరమైన వ్యక్తిత్వం హనుమంతుడు. అనుకున్నది సాధించడంలో వివేకానందునికి ఆదర్శం హనుమంతుడు అని చెప్పేవారు. సీతమ్మను వెతికే సందర్భంలో అతనికి ఎదురైన సంఘటనలలో మైనాకుడు, హింసక, సురసలను జయించిన విధానం). ఈ మూడింటిని సంపూర్ణంగా వుంచుకునేందుకు మన జీవన విధానం దోహదం చేస్తుంది. శారీరక శ్రమను ఓర్చుకునే దేహబలం, నిరాశ నిస్పృహలు రాకుండా బుద్ధిబలం, ఊహించని సవాళ్లు ఎదుర్కొనేందుకు ఆత్మబలం, (నేను బాబా సంబంధీకుడను), ఆత్మ విశ్వాసం, వ్యాయమ, ఆహారాదుల ద్వారా దేహబలాన్ని, వేదాంత, సద్గ్రంథ, మహాత్ముల జీవిత చరిత్రల అధ్యయనం ద్వారా బుద్ధి బలాన్ని, సత్సంగ స్మరణాదులతో ఆత్మబలాన్ని పెంచుకోవచ్చు. కార్యసిద్ధికి కావలసిన శక్తులు మనలోనే వున్నాయి. వాటిని ఇతరుల నుంచి ఆశించడం కాలాన్ని వృథా చేస్తున్నట్లే. ఇతరులు మనకు వస్తువులను, సాధనాలను అందించగలరు. అంతేగానీ శక్తులను ప్రధానం చేయలేరు. అవి మనలోనే ఉన్నాయన్న ఎరుకను, వాటిని మేల్కొల్పే, వాటిని పెంచుకునే, వాటిని ఉపయోగించుకునే విధానాన్ని బోధిస్తున్నారు. ఆ



# గురుకృపాలహరి



"మహాత్ముల చరిత్రలు అంటే భాగవత సచ్చరిత్రలు, అవి చెప్పుకుంటూ ఉంటే అవి మనను పవిత్రీకరించినట్లుగా మరేవీ చేయలేవు. షట్ శాస్త్రములు చదువుకున్నా, యోగాభ్యాసము చేసినా లేదా మీమాంస తర్కశాస్త్రాలు వల్లే వేసినా, పంచీకరణం చేసినా, వేదాంతం చెప్పుకున్నా, ఏం చేసినా లాభం లేదు. మనలో మంచి మార్పు రావాలంటే అలాంటి మహానుభావుల జీవిత ఘట్టములు కొన్ని చెప్పుకుంటూ ఉంటే, శ్రద్ధగా వాటిని వింటూ ఉంటే, లోపల మనకి తెలియకుండానే, కొన్ని కొన్ని క్షాళన అయిపోతూ ఉంటాయి. అదొక్కటే మార్గము. అలా చెయ్యగలిగిన దాన్నే సచ్చరిత్రము లేక భాగవత చరిత్రము అంటారు. ఇటువంటి మహాత్ముల కథలను నోరారా చెప్పుకొని, చెవులారా వినడం అన్నది భాగవతం నిండా కొన్ని వేల పర్యాయములు చెప్పబడింది. ఇటువంటి పెద్దల జీవిత చరిత్ర ఎవరు వ్రాసినా, చెప్పినా అది భాగవత చరిత్రే అవుతుంది" అంటారు పూజ్యశ్రీ మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య. మా అందరిలో మార్పు రావాలని, మనిషి దైవంగా ఎదగాలన్న తపనతో, ఆ క్షాళన మనందరిలో కలగాలని ఆశించే గురుదేవులు పూజ్య శ్రీబాబూజీ అనుగ్రహ విశేషంగానే భారతజాతికి సత్యపథాన్ని చూపిన సద్గురుదేవులు కంచి పెద్దస్వామివారి చరిత్రను విశ్లేషించుకుంటూ సాగిపోతోంది గురుకృపాలహరి.

1966వ సం॥ స్వామివారు రెండు ముఖ్యమైన ధార్మిక కార్యక్రమాలను సూచించారు. ఒకటి ప్రతీ కుటుంబం ప్రతీరోజూ ఒక పిడికెడు బియ్యాన్ని ఒక సంచిలో వేయడం, రెండు ఒక రూపాయిని ఆదా చేసి నిల్వ చేయడం. ప్రతీ నెలాఖరులోనూ మఠ వాలంటీర్లు ఆ కుటుంబాల వద్ద ఆ బియ్యాన్నీ, ద్రవ్యాన్ని సేకరించి మఠ ప్రాంగణాలకు చేర్చేవారు. ముదావహమైన విషయమేమంటే ఆ సేకరించిన బియ్యంతో చక్కటి భోజనాన్ని తయారు చేసి పది పైసలకు పేదవారికి అందించేవారు. ప్రతీరోజూ మరల ఆ ద్రవ్యం, భోజనం తయారీలో సరుకులకు, వంటచెరకు కొనడానికి ఉపయోగపడేవి. ఉచితంగా అందించే నిత్యావసరాల వల్ల రాబోయే కాలంలో ఎదురయ్యే ప్రతికూలతలను స్వామివారు ముందుగానే ఊహించారు. స్వామివారి ఆశయానికి ఆచరణ రూపాన్నిచ్చారు ఎందరో భక్తజనులైన స్వచ్ఛంద సేవకులు. 1966వ సం॥ చాతుర్మాస్యం శ్రీకాళహస్తిలోనూ, నవరాత్రి ఉత్సవాలు తిరుచానూరులోనూ జరిగాయి. తిరుమలలో జరిగిన ఆర్ష సంస్కృత సదస్సును స్వామివారు ప్రారంభించారు. ఆ తర్వాత స్వామివారు వెంకటగిరికి విజయం చేసారు. స్వామివారి రాకను పురస్కరించుకుని గొప్ప స్వాగత కార్యక్రమము ఉత్సవంగా జరిగింది. స్వామివారి మొదట యాత్రలో



పూజ్య అమ్మగారి చేతులమీదగా ''గురుకృప'' ఆరాధన సంచిక ఆవిష్కరింపబడింది. గురుదేవులకృపను మనకు అందించే పత్రిక గురుకృప. అలాగే సాయికిడ్స్ **E-Magazine, Whatsapp Group**లలో విడుదల చేయడం జరిగింది. గత మూడు సంవత్సరాలుగా వస్తున్న సాయికిడ్స్ మ్యాగజైన్లు ఎన్నో విషయాలు, చిన్నారుల ప్రతిభను చాటుతున్నాయి. గత రెండు సంవత్సరాలుగా రెండు ఆల్బమ్స్‌తో మనందరిని అలరించిన "సాయిపథం మ్యూజిక్ ఆల్బమ్" ఈసారి కూడా అందరినీ అలరిస్తూ రోజుకొక పాట చొప్పున ఆరు రోజులు ఒక్కొక్క పాటతో ఆవిష్కృతమయ్యింది. సద్గురు అనుగ్రహ విశేషంగా పూజ్య అమ్మగారిచే ఈ గీతమాలికకు పెట్టబడిన పేరు "సాయిస్వరఝరి". ఆ సద్గురుమూర్తిని శ్లాఘిస్తూ రచించబడిన ఆ ఆరుపాటలు గురుబంధువుల హృదయాలలో ఆనందతాండవం చేశాయి. ఈ ఏడు రోజులు సాయిపథం పబ్లికేషన్స్ కూడా టైమ్ ప్రకారం అందరికీ అందుబాటులో ఉంది.

అలా వారంరోజుల పాటు సాగిన ఆనంద ఆరాధనా మహోత్సవం నవంబర్ 17 మధ్యాహ్నం 12 గం॥లకు పూజ్యగురుదేవుల సన్నిధానంలో చిరంజీవి శృతి ఆరతి ఇవ్వడంతో ముగిసింది. పూజ్యగురుదేవులు కురిపించిన ఆ అనుగ్రహామృతాన్ని గ్రోలుతూ మైమరచిపోయి అలుపు, సొలుపు లేకుండా తన్మయులయ్యారు వేలమంది గురుబంధువులు. ఆ పవిత్ర సాన్నిధ్యంలో హృదయ పీఠంలో బాబా, గురుదేవులను ప్రతిష్ఠించుకొని ఆప్రేమమూర్తికి తమను తాము అర్పించుకున్నారు. ఆరాధనోత్సవాలు అప్పుడే అయిపోయాయా అంటే నమ్మలేని స్థితిలో గురుబంధువులందరూ బాబా, గురుదేవుల ఆశీస్సులతో తమ తమ స్వస్థలాలకు తిరుగు ప్రయాణం సాగించారు.

ఆ మహాత్ముల ఆశీస్సులను తమ హృదయాలలో పదిల పరచుకొని మరల త్వరగా పునఃదర్శనం ప్రసాదించమని వేడుకుంటూ శిరిడీని విడిచారు గురుబంధువులు. అందరి హృదయాలు తమ ఇండ్లకు చేరిన తరువాత ఎదురు చూసే విషయం ఏముంటుంది. మరలా వచ్చే ఆరాధనా మహోత్సవం తప్ప !!! జై గురుదేవా! జై జై గురుదేవా!

**– సుప్రజా మనోహర్, హైదరాబాద్**

బాబా యొక్క పథం **Happiness through Happiness** నడిచే మార్గమూ ఆనందమే. పొందేదీ ఆనందమే. గమ్యమూ ఆనందమే. ఎప్పుడో వచ్చేటువంటి ఆనందం వస్తుందో లేదో నాకు తెలియదు. ఇప్పుడు మాత్రం నాకు ఆనందం కావాలి. అందరూ హ్యాపీగా ఉండండి. మీరెంత హ్యాపీగా ఉంటే నేనంత హ్యాపీగా ఉంటాను. సరేనా!

**– శ్రీబాబూజీ**





బోధను ఆచరించడమే మనం చేయవలసింది. "ఎవరికయితే వారిలోని శక్తుల పట్ల ఆత్మవిశ్వాసం ఉంటుందో అప్పుడు దారులన్నీ రహదారులే, రాచబాటలే"

**– వివేకానందుని చికాగో ప్రసంగం.**

**సంకల్పం, బలం, బుద్ధి కలిస్తేనే విజయప్రాప్తి** : విజయము యొక్క గొప్పతనం ఎవరికి దక్కుతుంది? అన్న విషయం మీద ఒకనాడు చర్చ వచ్చింది. సంకల్పము తనదే అని– బలము అది తనదే అనీ, బుద్ధి ఆ శ్రేయస్సు తనకే దక్కాలి అని, తమను తాము గొప్పగా కీర్తించుకున్నాయి. మూడు కూడా తమవాదం మీద మొండిపట్టు పట్టి కూర్చున్నాయి. చివరకు వివేకమును అధ్యక్షుడిగా ఎంచుకుని తమకు తీర్పు చెప్పమని అడిగాయి. అప్పుడు వివేకము తన చేతిలోకి మెలికలు తిరిగివున్న ఓ మేకును తీసుకుంది. మరోచేతిలో చిన్న సమ్మెట పట్టుకుని ఆ ముగ్గురిని తీసుకుని అక్కడ ముద్దులు మూటగడుతూ ఆడుకుంటున్న ఓ బాలుడికి తన చేతిలోని వస్తువులను చూపించి "బిడ్డా! నువ్వు ఈ మెలితిరిగున్న మేకును ఆ సమ్మెటతో దెబ్బలు వేస్తూ సరిచేస్తే నీకు కోరినన్ని మిఠాయిలు ఇస్తాను, చేస్తావా?" అని అడిగింది వివేకం.

బాలుడి కళ్ళు మెరిశాయి. పిల్లవాడు ఉత్సాహంతో మేకును వంకర తీద్దామని ప్రయత్నిస్తున్నాడు, కానీ తీరా కనీసం ఆ చిన్న సమ్మెటను కూడా తన చేత్తో పట్టుకోలేకపోయాడు. పిల్లవాడు కనుక సమ్మెటను ఎత్తే బలం వాడికి లేదు. విఫల ప్రయత్నము చేసి బాలుడు నిరాశ చెందాడు. కనుక సఫలతను పొందటానికి కేవలము సంకల్పము వుంటే సరిపోదు అని అనుకుంటూ ముందుకు సాగారు. దారిలో ఓ శ్రామికుడు గురకపెట్టి నిద్రపోతూ వున్నాడు. అప్పుడు వివేకము ఆ శ్రామికుడిని తట్టి లేపి "నువ్వు కనుక ఈ వంపు తిరిగున్న మేకును సమ్మెట దెబ్బలతో సరిచేస్తే నీకు పది రూకలిస్తాను" అని అన్నది. అతను నిద్రకు తూగుతూనే ప్రయత్నించాడు. కానీ ఫలించలేదు. ఈ మేకును సరిచేస్తే తనకు డబ్బులు వస్తాయన్న బుద్ధి, చేయగల శక్తి అతనికి వున్నా ఆ తేలికపాటి పనిని కూడా చేయలేకపోయాడు. ఎందుకంటే అతనిలో సంకల్పం అనేది కొరవడింది. 'సంకల్పం– బలం – బుద్ధి' యొక్క సమ్మిళిత ప్రయాసతోనే విజయము సిద్ధిస్తుంది. ఒంటరిగా అవన్నీ అపూర్ణమైనవి అన్న విషయము వివేకము వారికి తెలియజెప్పింది.

**జీవితం ఒక వరం... 'వైవిధ్యం' ఆనంద జీవనసారం** : ప్రకృతి అతిసహజంగా అన్ని జీవ రాశులకు, లోహరాశులకు, వస్తురాశులకు పెట్టినట్లుగానే మానవులలో కూడా కొన్ని లక్షణాలను పెట్టింది. అదే వాటివాటి ధర్మం. దాన్ని శ్రీకృష్ణుడు స్వధర్మం అన్నాడు. పక్కవాణ్ణి చూసి వాడి



ధర్మాన్ని ఆచరించకు, అతనితో నిన్ను పోల్చుకోకు, నీకు నీ లక్షణమే లక్షణంగా సరిపోతుంది అని చెప్పాడు. ప్రకృతిలో 'హెచ్చుతగ్గులు' లేవు. ఉన్నదల్లా వైవిధ్యం మాత్రమే. నీకు ఇచ్చిన పాత్రను సరిగా పోషించు. ఇంకొకరి పాత్రపై మోజు పెంచుకుని దుఃఖాన్ని కొనితెచ్చుకోకు అని పెద్దలు చెబుతారు. అంతేకాకుండా, ద్వంద్వాలు అన్నవి ప్రకృతి యొక్క మూలసిద్ధాంతం. అవి అందరికీ ఎల్లప్పుడూ ఉంటాయి. వాటిని సమంగా చూడకుండా సుఖమో, దుఃఖమో, రాత్రో, పగలో, లోయో, పర్వతమో ఏదో ఒకటే కావాలనుకుంటే కుదరదు. వర్షాలు కావాలంటే ఎండాకాలం తప్పనిసరి. సముద్రం నీరు ఆవిరై మేఘాలుగా మారి, వర్షంగా కురవాలిగా మరి! అందుకే కృష్ణుడు "సుఖదుఃఖే సమే కృత్వా" అంటాడు.

సుఖాన్నిచ్చే వస్తువేదైనా దుఃఖాన్ని ఇస్తుంది. దుఃఖం శాతాన్ని తగ్గించుకుని సుఖాన్ని పిండుకోవటమే జీవించే కళ. గదిలోనికి వెలుగు, గాలి వచ్చేటట్టు చూసుకుంటూ, వర్షం రాకుండా పెట్టుకునే కిటికీని తయారుచేసుకోవటమే ఈ జీవన బృందావనం నేర్పుతుంది. ఈ నేర్పుతో 'జీవన బృందావనం'లోని సుఖదుఃఖాల, ద్వంద్వాల నిత్య నృత్యహేలకు హృదయపూర్వక స్వాగతం పలుకుదాం, ఆస్వాదిద్దాం, ఆనందిద్దాం. రమణుల రాచకురుపు, రామకృష్ణుల గొంతుకాన్సర్, నూల్కర్ వ్యాధిగ్రస్తం కావడం.. ఇలా జీవిత గమనంలో సుఖదుఃఖాలు సర్వసామాన్యమన్న విషయాన్ని గుర్తుచేసుకుంటూ, సుఖమైనా, దుఃఖమైనా గురువే నిత్యసఖుడని గుర్తుంచుకుంటే జీవితమంతా ఆనందసౌరభమే, ఆస్వాదనా సుగంధమే. ఇదే జీవిత పరమావధి. "రకరకాల పూలను సేకరించి మాలగా తయారుచేసి అందించడం వరకే నా పాత్ర. ఆ పూలు నావేనని నేను ఎంతమాత్రమూ అనను" అంటారు స్వామిఅక్షరాత్మానంద.

**– గురుకృప**

## స్వాధ్యాయము, సత్సంగము.... చమురు, దీపము

**సత్సంగం.. స్వాధ్యాయ ప్రదేశం.. :** ఇది ఓ జీవన విద్యాలయం. ఆనందంగా జీవించడానికి సులువులు తెలిపే చోటు. ఇచట మహాత్ముల తేజస్సు, జీవన స్రవంతి నిరంతరం ప్రవహిస్తూ వుంటుంది. Way of life, way of worship and way of thinking జీవన విధానం, ఉపాసన విధానం, ఆలోచన విధానం పవిత్రంగా ఎడతెగక ప్రవహిస్తూ వుంటుంది. గురుసన్నిధి మానవ జీవితాన్ని మహోన్నతంగా మహోదాత్తంగా మలుస్తూవుంటుంది. గురువు కర్మ, భక్తి, జ్ఞానముల సమన్వయ స్వరూపులు. నిర్దోష మార్గదర్శకులు, ధైర్యస్థైర్యము గలవారు. లౌకిక వ్యవహార దక్షులు, పార





ఉండటం కోసం బాదం పాలు, ఆకలివేస్తే స్నాక్స్ రూపంలో పకోడీలు, బజ్జీలు, పునుగులు, మిక్చర్, శనగపప్పు, లడ్డూలు, సున్నుండలు, బూందీ లడ్లు అందజేయడం జరిగింది. ఇందులో విశేషమేమిటంటే ప్రతి పానీయాన్ని తయారు చేసిన తరువాత అమ్మగారికి పంపి వారి సూచనల ప్రకారం మార్పులు చేసి రుచిగా అందించడం జరిగింది. ఎక్కడా కూడా రుచిలో, శుచిలో తగ్గకుండా అన్ని పదార్థాలను మన గురుబంధువులే స్వయంగా తయారుచేసి తీసుకువచ్చారు. సత్సంగ సమయంలో ప్రదర్శించే గురువుగారి ఆడియో, వీడియోలు వీక్షించి తెలియని ఎన్నో కొత్త విషయాలను గురువుగారి సత్సంగ భాషణల ద్వారా తెలుసుకున్నారు. ముఖ్యంగా గురువుగారి వీడియోలు మంత్ర ముగ్ధులని చేసాయి. ఆ సమయంలో గురువుగారు మన ప్రక్కనే ఉన్నారా అన్నట్లుంది. 13వ తారీఖున దర్శనం సమయంలో ప్రదర్శించిన వీడియో ఎప్పుడూ చూసే వీడియోలలా కాకుండా సరికొత్త దర్శనంలా అనిపించింది. నవంబర్ 12వ తారీఖున చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలను ప్రొజెక్టర్ మీద ప్రదర్శించడం జరిగింది. సాయిపథం చిన్నారులు అందరూ బాబూజీ తాతయ్య పట్ల ప్రేమతో ఎంతో చక్కగా తమ నృత్యాలను ప్రదర్శించారు. ప్రతి పర్వదినానికి నిర్వహించుకునే సాయిక్విజ్ ఈసారి కూడా ఎంతో చక్కని ఆహ్లాద వాతావరణంలో సుమారు మూడుగంటలు జరిగింది. గురుబంధువులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని సాయినాథుని స్మరణలో తమ సమయాన్ని గడిపారు. సరదాగా మాట్లాడుకుంటూ, పూజ్య గురుదేవులు చెప్పిన అంశాలను విశ్లేషించుకుంటూ, ఆడియన్స్ వేసే హాస్య ఛలోక్తులకు అందరూ హాయిగా నవ్వుకుంటూ గురుదేవులు ఉదహరించిన విషయాల గురించి సమగ్రంగా తెలుసుకుంటూ సాయిఊసు, సాయిధ్యాసలో సాయిపథం క్విజ్‌ని నిర్వహించుకున్నారు. ఈ ఆరాధనా మహోత్సవాలలో వినూత్నంగా నిర్వహించుకున్న కార్యక్రమం "కవితా విభావరి". అన్ని సత్సంగాల నుండి గురుబంధువులు రాసిన కవితలను డా॥ వినయ్‌గారు చదివి అలరించారు. ఎమ్.ఎస్.ఆర్., భీమ్, శిరీష, మాధవి మొ॥వారు గురువుగారిని తమ కవితల రూపంలో ప్రార్థించారు. ముఖ్యంగా డా॥అనిల్‌గారు తమ స్వీయ రచనతోపాటు పాటను స్వరపరచి స్వయంగా తనే పాడి అందరినీ అలరించారు. ఎంతగా అంటే... వన్స్‌మోర్, వన్స్‌మోర్ అనేంతగా... రెండవసారి పాడినప్పుడు అందరూ అనిల్‌గారితోపాటు కలసి గానం చేశారు. కొంతమందికి అశ్రుధారలు ధారాపాతంగా కారిపోయాయి. గురుదేవా! గురుదేవా! మా సర్వం మీరయ్యా.. ఆ చరణంలోనే ఆయన తప్పితే మనకు దిక్కు లేదు అన్న అనుభవం అవగతమౌతుంది. అదేరోజు సాయంత్రం సత్సంగం అనంతరం



అందరూ మురిసిపోయారు. ఈసారి సన్నిధానంలో పూజ్య గురుదేవుల సమాధిపైన కాగడామల్లెలకు బదులు మనీప్లాంట్ ఆకులతో వ్రేలాడ దీయడం విశేషం. ఆ తీగలు ఎప్పుడు గురువుగారి పాదాలను తాకుదామా అని ఎదురు చూస్తున్నట్లు క్రిందకి వ్రేలాడుతున్నాయి. ఎటు చూసినా పచ్చదనం, పూలవనం. ప్రకృతి మొత్తం గురువుగారి పాదాక్రాంతం అయ్యిందా అనిపించింది. ఆ సోయగాన్ని కనులారా చూసి ఆనందించవలసిందే కాని మాటలతో చెప్పనలవికానిది. నవంబర్ 10వ తారీఖు ఉదయం కల్లా సత్సంగ ప్రాంగణం శోభాయమానంగా తీర్చిదిద్దబడ్డాయి. చిరంజీవి శృతి చేతుల మీదుగా ఉదయం 8:30 గం॥లకు సత్సంగం ప్రారంభమయ్యింది. అదేరోజు ఉదయం 6 గం॥లకు మెడికల్ క్యాంప్, ఆ ముందురోజు కిచెన్ వర్క్ మొదలైంది. మెడికల్ క్యాంప్, అన్నప్రసాదం ఈ రెండు వర్క్స్ సాయిపథం మొదలైనప్పటి నుండి కొనసాగుతూనే వస్తున్నాయి. మెడికల్ క్యాంప్‌లో ఎంతోమంది హోమియో డాక్టర్లు, చర్మవ్యాధి నిపుణులు పాల్గొని తమ సేవలను అందించారు. ఈ ఆరాధనోత్సవాలలో భాగంగా రక్తదాన శిబిరం 13వ తారీఖున నిర్వహించారు. ఇందులో ఎంతోమంది గురుబంధువులు పాల్గొన్నారు. ఇందులో చిరంజీవి శృతి కూడా పాల్గొనడం విశేషం మరియు స్ఫూర్తిదాయకం. పూజ్య గురుదేవుల ఆరాధనలో భాగంగా ఈ ఏడురోజుల పాటు నిర్విరామంగా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం ప్రసాదంగా అందరికీ అందించడం జరుగుతుంది. మన సాయిపథం కిచెన్ టీమ్ చాలా ఉత్సాహంగా పాల్గొని ప్రతిరోజూ ఆలస్యం లేకుండా సమయానికి అన్నప్రసాదం అందేలా చూసుకుంటూ తమ బాధ్యతను నిర్వర్తిస్తుంటారు. ఇలా ప్రతి పనిలోనూ గురుబంధువులు అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ 13వ ఆరాధనోత్సములో గురువుగారి పట్ల తమ ప్రేమను వ్యక్తపరచడానికి, తమ వంతు సేవ చేసుకోవడానికి ఎప్పటికంటే ఎక్కువమంది వాలంటీర్లుగా తమ పేర్లు నమోదు చేసుకోవడం ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగించింది. ఇలా అన్ని కార్యక్రమాలు యధాతథంగా జరుగుతుండగా, మరొకవైపు సాయినామ సంకీర్తనాఝరి నిర్విరామంగా పగలు, రాత్రి కొనసాగుతుంది. ఈ నామ సంకీర్తనలు ఎవరికి కేటాయించిన స్లాట్‌లలో వారు పాల్గొని బాబా, గురువుగారిని ఆర్తిగా, ఆర్ద్రతతో పిలుచుకుంటున్నారు. రాత్రి 10 గం॥ల నుండి తెల్లవారుఝామున 4 గం॥ల వరకు కొనసాగే నామసంకీర్తన కార్యక్రమంలో గురుబంధువులకు గొంతు బొంగురు పోకుండా ఫ్రీగా నామం చెప్పడానికి వీలుగా, ఆరోగ్యంగా ఉండే విధంగా రాగిజావ, బార్లీజావ, శంకుపుష్పి టీ, పుదీనా టీ, కర్వేపాకు టీ అందుబాటులో ఉంచారు. బలంగా





లౌకికతత్త్వ ఆర్షద్రష్టలు. ఇది ప్రభువును, వాని లీలల్ని ఆలకించే స్థానం. ప్రభువు పలికినది యిచ్చట ఆలకించవచ్చు. ఇచ్చట వారొనర్చిన కార్యాల్ని (లీలలని) విప్పి చెప్పబడుతుంది. మనస్సుకు, బుద్ధికి, హృదయానికి యిచ్చట శిక్షణ లభిస్తుంది. ఆత్మావలోకనానికి అవకాశం లభిస్తుంది. మనం చేబట్టిన సాధనాల గురించి పరీక్షించుకోవచ్చు.

**ఒకే లక్ష్యం కలిగిన వారందరు చేరే చోటు.. సత్సంగం :** దృఢనిష్టులు, భావసంపన్న హృదయులు, ఏకాగ్రచిత్తులు, శాంతం, ఆతృత, అభిలాష గల వీరందరిది ఒకే పరివారం, ఒకే కుటుంబం. ఇచటి లోకమే నవ్యమైనది. అద్భుతమైనది, అపూర్వమైనది. ఇచ్చట వైద్యుడు, న్యాయవాది, యజమానుడు, కూలివాడు, కార్మికుడు, కళాకారుడు, సేవకుడు, కోటీశ్వరుడు, విద్యార్థి, అధ్యాపకుడు, సమాజ సేవకుడు, రాజనీతిజ్ఞుడు, అర్థశాస్త్రజ్ఞుడు, మానసిక శాస్త్రవేత్త, విద్యావంతుడు, నిరక్షరాస్యుడు, యువకుడు, వృద్ధుడు, స్త్రీ, పురుషుడు – అందరూ తమ లౌకిక పదవుల్ని, వేషభూషణాల్ని మరచి, తరతమ బేధాలు మరచి, మృదువుగా మారి, సహృదయులుగా అందరు కలసి కూర్చొని అలౌకిక ఆత్మీయతను అనుభవిస్తారు – ఒకరినొకరు పరస్పరానురాగంతో పరామర్శించుకుంటారు. వారి ముఖాలపై మందహాసం తొణికిసలాడుతుంటుంది. అలా తన్మయత్వపు తావునుండే పేరు మరచిన ప్రేమతత్త్వమవుతుంది.

అనన్య గురుభక్తిని, శరణాగత శక్తిని గురువాక్కులో పొందడానికి అరుదెంచిన శ్రోతలు స్వాధ్యాయ పరిజనం. ఇలాంటి అలౌకిక ప్రదేశంలో పరమాత్మునితో తాదాత్మ్యత చెందకుండా వుండగలరా? నియమానుసారం స్వాధ్యాయంలో పాల్గొంటారు. స్వాధ్యాయం అంటే "స్వ" యొక్క అభ్యాసం. "స్వ" అనగా శరీరంలో వున్న చైతన్యతత్త్వం, దానికి అంటుకొనివున్న "అహం" మరియు "కోరిక".. స్వయం యొక్క "స్వ"ను అర్థం చేసుకోవడం ఇతరుల "స్వ" ను ఆదరించడం, దీన్ని అభ్యాసంలో పెట్టడమే స్వాధ్యాయం.

***– సంకలనం : గురుకృప***

> సద్గురువు తమ భూత, భవిష్యద్వర్తమానాలు తెలిసిన త్రికాలజ్ఞులనీ, తన శ్రేయస్సు కోసం అవసరమైతే 'విధి'నే మార్చగల సమర్థులనే విశ్వాసం బాబా యొక్క లీలల వల్ల భక్తునికి కలుగుతుంది. క్రమంగా ఆ విశ్వాసమే భక్తుని సద్గురువుకు సంపూర్ణ శరణాగతి చెందిస్తుంది.
>
> **– శ్రీబాబూజీ**



## వెలుగు వైపు పరుగు.. 'నేను' కనుమరుగు

"నావైపు ఒక్క అడుగు వేస్తే నేను మీవైపు పది అడుగులు వేస్తానంటారు" శ్రీసాయి. శ్రీసాయి అనే వెలుగువైపు అడుగువేస్తే, వేస్తున్నామని తెలిస్తే, గమ్యం ఎంత సులభం – 'పదిరెట్లు' సులభం. మనం 'వెలుగు' వైపు పయనిస్తుంటే, మనమనే 'నీడ' మన వెనుక వస్తుంది. అదే 'వెలుగు'కు అపసవ్యదిశలో పయనిస్తే మన 'నీడ'ను మనం అనుసరించాల్సి వస్తుంది. నిజానికి మన 'నీడ' మనమీద పెత్తనం చెలాయిస్తోంది. శ్రీసాయి అనే ప్రకాశమునకు భిన్నంగా వెడలిన ప్రతీసారీ మన అహపు నీడలే పెత్తనాలు చెలాయించి 'ఆనంద' జీవనయానానికి అడ్డమై, ముందరి కాళ్ళకు బంధాలై ముందుకు సాగనీయకుండా చేస్తున్నాయి.

'సద్గురు'వనే 'వెలుగు' ప్రకాశంగా దర్శనమిస్తుంటే కేవలం పూజాదికాల తంతుల పళ్ళాలు పట్టుకొని బహుపరాక్ అంటే సరిపోతుందా? ఆ వెలుగువైపు పయనించడం అంటే తుమ్మెద మాదిరి వారి జ్ఞానమధువును ఆస్వాదించి, పరవశించి ప్రతీ అడుగుకు గురువే ప్రమాణంగా, సద్గురు చరణాలకు ప్రణామంగా మలచుకోవాలి. అయ్యో! బురదలో ప్రభవించాల్సి వచ్చిందే అని వాపోలేదు కమలం. కాంతివంతంగా, కమనీయంగా, కోమలంగా వికసించింది, విలసిల్లింది. అలాంటి కమలం దగ్గర కప్పల్లా ఉండిపోవడమా, తుమ్మెదగా మారి వారి జ్ఞాన మధువును ఆస్వాదిస్తూ తరించడమా?

'వెలుగు'కు అపసవ్యంగా ప్రయాణించి 'నీడ'ల జాడలు వెతుక్కోవడమా? అఖండమైన ఆ అవ్యాజ ప్రేమ వెలుగువైపు ఆచరణ, అనుసరణ (శ్రద్ధ, సబూరీ– కృషి, కృప) అనే అడుగులతో ఆ వెలుగులో ఏకమవ్వడమా? ఏది శ్రేయస్కరమో, శ్రేష్ఠమో ఆలోచించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నీళ్ళతో కూడా దీపాలు వెలిగించగల సర్వశక్తిమంతం శ్రీసాయిస్వరూపం. మన దగ్గరున్న నూనెను తీసుకొని తన ప్రేమాగ్నిలో దీపంలా మలచాలని ఆయన ప్రయత్నం అంతా కూడా. మన దగ్గరున్న తొలగించుకోలేని 'దురలవాట్ల' జిడ్డును అడిగి మరీ హరించాలని, మలినాలు తొలగిన ప్రేమ తైలంతో దీపం వెలిగించమని వారు చెప్పని బోధ. "మన ప్రేమను వ్యక్తం చేసే ప్రతీ పనిని పూజ"గా మలచుకునే బాబాజీ బాటలో వెలిగించే ప్రతీ దీపం మనలోనూ, ఎదుటివారిలోనూ వారే వెలుగుతున్నారని, మెలుగుతున్నారని 'గురుతు' చేయాలి, 'గురి'గా, గురువుగా వెలగాలి.

**– గురుకృప**





చక్కగా ఆరబెట్టాము. రాత్రి తొమ్మిది గంటల సమయంలో వర్షం పడటం మొదలైంది. దానితో అందరిలో ఒక విధమైన భయం చోటు చేసుకుంది. లడ్డూలు ఆరకపోతే బూజు పట్టి పాడవుతాయనే సందేహం వచ్చింది. కానీ బాబా, గురుదేవుల అనుగ్రహంతో ఏ ప్రాబ్లం లేకుండా చక్కగా అన్నీ ఆరిపోయి ప్యాకింగ్ కూడా చేయగలిగాము. కానీ రాత్రి అంతా వర్షం పడితే ఎలా! అన్నీ తడిసిపోతాయేమో అనే సందేహం తలెత్తింది. కొంతమంది గురుబంధువులు సత్సంగంలోనే రాత్రి 11 గం॥ల వరకు ఉండి వర్షం పడినా తడవకుండా ప్యాక్ చేసిన బాక్సులను కుర్చీలలో అమర్చి వాటిపై ప్లాస్టిక్ పట్టాలను, దుప్పట్లను అమర్చి, మీదే భారం స్వామి! అని బాబా, గురుదేవులను ప్రార్థించి రాత్రి ఇంటికి తిరుగుముఖం పట్టారు. మర్నాడు ఉదయం 9 గం॥ల కల్లా రెట్టింపు ఉత్సాహంతో సత్సంగానికి చేరుకొని మిగతా లడ్డూలను తయారు చేశారు. మొత్తం 5400 లడ్డూలు తయారు చేశారు .

ఇలా లడ్డూల తయారీ జరుగుతుండగా మరికొందరు గురుబంధువులు హైదరాబాద్‌లోని నర్సరీలలో మొక్కలను ఎంపిక చేస్తూ సుమారు 830 మొక్కలను సిద్ధం చేశారు. లడ్డూలను, మొక్కలను ఒక వెహికల్‌లో చక్కగా అమర్చి శిరిడీకి పంపారు. కాని ఇందులో మేము నేర్చుకోవలసిన విషయం ఆ వెహికల్ శిరిడీ చేరేసరికి ఆలస్యమయి, సుమారు మధ్యాహ్నం మూడు గం॥లు అయ్యింది. అప్పటికే అమ్మగారు మొక్కల గురించి వాకబు చేస్తున్నారు. గురుబంధువులను వెయిట్ చేయించడం చాలా బాధగా అనిపించింది.

ఇప్పట్నుంచి మరింత జాగ్రత్త వహించి ఆలస్యం కాకుండా అనుకున్న ప్రకారం సరియైన సమయానికి అందివ్వగలగాలి అని సంకల్పించుకొన్నాము. ఇలా హైదరాబాద్ సత్సంగ కేంద్ర ప్రేమ ప్రవాహం సాగింది. నవంబర్ 9వ తారీఖు ఉదయం చాలామంది గురుబంధువులు సన్నిధానానికి చేరుకున్నారు. సత్సంగ ప్రాంగణాన్ని, సన్నిధానాన్ని అందంగా ముస్తాబు చేయడానికి పూజ్య అమ్మగారు, చిరంజీవి శృతి కూడా ఎంతో ఉత్సాహంతో ఆ పనుల్లో పాల్గొన్నారు. అమ్మగారితో పాటు ఆ పనిలో పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నాం అని ఎంతోమంది గురుబంధువులు తమ ఆనందాన్ని వ్యక్తపరచారు. కలకత్తా గురుబంధువులు పామ్ ఆకులను సేకరించి గురువుగారి పట్ల తమ ప్రేమను వ్యక్తం చేసుకున్నారు. ఆ పామ్ ఆకులతో బాబా, గురువుగారికి బ్యాక్‌గ్రౌండ్‌లో అలకరించారు. వాటిని చూసినప్పుడు ఫంక్షన్ స్టార్ట్ అవడానికి ముందు తోరణాలు కట్టినట్లు ఇరువైపుల చక్కని ఆకుపచ్చని వర్ణంలో ఒక ఆకృతిలో అమర్చినట్లు ఉండటాన్ని చూసి, గురుబంధువులు



జరుపుకున్నాము, ఈ యేట సరికొత్తదనంతో మహోత్సవాలు ముస్తాబయ్యాయి. ఈ ఆరాధనోత్సవాలలో పాల్గొనడానికి ఎక్కడెక్కడి నుండో గురుబంధువులు రావడం, ఎంతోమంది కొత్తవారు శ్రీబాబూజీ సాన్నిధ్యాన్ని ఆశ్రయించడం, వారి అనుగ్రహన్ని చవిచూసి ఇంకా ఇంకా వారిపై ప్రేమ పెంచుకోవడం లాంటివి చూస్తే ఇది ఒక ఆనంద ప్రవాహమే, సద్గురు శక్తికి తార్కాణమే అని అనిపించక మానదు. సద్గురుని అనుగ్రహ వెల్లువ ప్రతీ గురుబంధువు మీద, సత్సంగ కేంద్రం మీద కుండపోతగా కురుస్తున్న ఈ సందర్భంలో సాయిబాబా సత్సంగ కేంద్రం, హైదరాబాద్ కూడా ఆ అనుగ్రహ ధారలలో ఓలలాడింది. గురుబంధువులందరూ, ముఖ్యంగా ఆడవారు పూజ్య గురుదేవుల ఆరాధనోత్సవాలకి ఏం చేసుకుంటే బావుంటుంది అని తీవ్రంగా మదనపడుతున్న సమయంలో మధురంగా స్వీట్ తయారు చేసుకుందాం అని కొంతమంది చెప్పారు. అందరూ ఏకాభిప్రాయంతో ఆరాధనా మహోత్సవాలకి సత్సంగం తరపున 5000 లడ్డూలు తమ స్వహస్తాలతో చేసుకొని, తీసుకొని వెళితే బావుంటుందని అనిపించింది. విజయదశమికి కొన్ని లడ్డూలను తయారుచేసి కొంతమంది గురుబంధువులకు వాటి యొక్క రుచి, నాణ్యతను చూపించాము. అందరు చాలా బాగున్నాయి అన్నారు. అదే స్ఫూర్తితో పూజ్య గురుదేవుల అనుగ్రహంతో, పూజ్య అమ్మగారి ఆశీస్సులతో, చిరంజీవి సాయినాథుని శృతి అందించిన ప్రోత్సాహంతో ఉత్సాహం ఉరకలేస్తుండగా ఆ ప్రేమ స్వరూపుని పట్ల ప్రేమను వ్యక్త పరచడానికి తమ ప్రేమకు, గురుదేవుల ఆశీస్సులను జతపరచి ఆరాధనకు ఐదురోజుల ముందు తమ పనిని ప్రారంభించారు. లడ్డూని తయారుచేయడంలో, రుచిలోగాని, నాణ్యతలోగాని ఎక్కడా రాజీపడలేదు. కొంతమంది గురుబంధువులు పల్లెటూరి నుండి స్వచ్ఛమైన నెయ్యిని తీసుకువచ్చారు. కొంతమంది ఆర్గానిక్ శనగపిండిని తెచ్చారు. గురుబంధువులందరూ మూడు టీములుగా తయారయ్యి అందరినీ కోఆర్డినేట్ చేసుకుంటూ లడ్డూలు తయారు చేయడానికి కావలసిన ముడి సరుకులను తీసుకొని నవంబర్ 7వ తారీఖు ఉదయం తొమ్మిదిగంటల కల్లా అందరూ సత్సంగ ప్రాంగణానికి చేరుకున్నారు. చిరంజీవి శృతి మనకు అలవాటు చేసిన ఆరోగ్యకరమైన వాతావరణంలో భాగంగా ముఖానికి మాస్క్‌లు, హెయిర్ కేప్‌లు వేసుకొని లడ్డూల తయారీకి అందరూ ఆయత్తమయ్యారు. సాయిబాబా నామస్మరణతో ప్రారంభం అయిన ఈ కార్యక్రమం ఎటువంటి ఒడుదుడుకులు లేకుండా ముందుకు సాగుతూ సాయంత్రం ఆరుగంటల కల్లా 3,900 లడ్డూలు తయారవ్వడం అందరినీ ఆశ్చర్యానందంలో ముంచేసింది. అలా తయారైన లడ్డూలను



# గురుదేవుల అనుగ్రహభాషణం

**– 8 ఫిబ్రవరి 2003, తిరువణ్ణామలై**



**గురువుగారు :** మనకు ముందు ఒక object ఉండాలి. మనం వేసే ప్రతి అడుగూ, మనం చేసే ప్రతి ఆలోచనా, మన గమ్యం వైపుకి నడవాలి అని చెప్పాను. ఈ గమ్యం వైపున ఫోకస్ చేయడమేనూ... మనం చేసే ఆలోచనలు, మనం ధ్యానం చేయవలసింది అని చెప్పినప్పుడు, ఒకామె ఏమడిగిందంటే, మనం ధ్యానంలో కూర్చొని ఉండేటప్పుడు, మనకు రకరకాల ఆలోచనలు సహజంగా వస్తుంటాయి కదా, ఈ ఆలోచనల్లో నుంచి తీసి, బాబా మీదకు పెట్టడం అనేటువంటిది distraction కాదా? అని అడిగింది.

దానికి నేనేం చెప్పానంటే, distraction అనే పదానికి మీకు అర్థం తెలియకుండా మాట్లాడుతున్నారు, మెయిన్ ట్రాక్ అంటూ ఒకటి ఉంది, ఆ ట్రాక్‌కి, if you go off the track, దానిని distraction అని అంటారు. నువ్వు ధ్యానానికి కూర్చునేది ఎందుకు? బాబాను ధ్యానం చేసుకోవడానికి. ఆ కూర్చున్నటువంటి గోల్ అనేది మీకు మెయిన్ ట్రాక్ అయినపుడు, ఈ మిగతా ఆలోచనలు distraction అవుతాయి తప్పితే, ఇది distraction కాదు. పరీక్షల్లో చదవాలి అనుకునేటప్పుడు, మధ్యలో ఒక నవల చదవడమో, లేకపోతే న్యూస్ పేపర్ చదవడమో ఏదైనా సరే, పరీక్ష అనేటువంటి గమ్యానికి ఇవి distraction అవుతాయి.

**గురువుగారు :** కాబట్టి అది నీ గోల్ కావాలి. ఆ గోల్‌కి, పరీక్షకి చదివేటప్పుడు ఏం చేయాలో, దేని మీద ఫోకస్ ఉంటుందో దాని మీదనే దృష్టి పెట్టడం.

**భక్తుడు :** గురువుగారూ! మనసుకి వివిధ ఆలోచనలు ఎందుకొస్తాయి? బాబాని ధ్యానం చెయ్యాలి, బాబాకు పూజ చేయాలని కూర్చుంటాను. కానీ వెంటనే రకరకాల ఆలోచనలు వస్తూ ఉంటాయి. అట్లా ఎందుకు జరుగుతుంది?

**గురువుగారు :** అలవాటు. ఆ రకంగా ఆలోచించడం అలవాటు కనుక వస్తుంది. ప్రధానంగా, మామూలుగా మనకు వచ్చేటువంటి ఆలోచనలు, వాటికేమీ వాల్యూ లేకుండా వచ్చే ఆలోచనలు. అట్లా కాకుండా ఒక ఎమోషన్ ఉండి... ఏదో ఒక ఎమోషనల్ డిస్ట్రబెన్స్ జరిగిందనుకోండి. అప్పుడు వచ్చే ఆలోచనలు, ఆ పంథా వేరు. ఒక అవమానం జరిగింది, లేకపోతే ఒక సమస్య వచ్చింది. అప్పుడొచ్చేవి కాదు. మామూలుగా మీరు ఇప్పుడు కూర్చొని కళ్ళు మూసుకున్నారు. ఇప్పుడు మీకు



ప్రత్యేకంగా సమస్యలేమీ లేవు. కళ్ళు మూసుకోండి. బాబా తప్పితే అన్నీ వస్తాయి.

**భక్తుడు :** దానికి సంస్కారం బేస్ అయివుంటుందా?

**గురువుగారు :** దానినే 'సంస్కారం' అన్నారు. 'సంస్కారం' అనే ఒక పదం ఉపయోగపెట్టకుండా, నేను 'అలవాటు' అన్నాను. దాన్నే వేదాంత పరిభాషలో వాసన అని, సంస్కారం అనీ అంటారు. ఆ పదాలెందుకు ఉపయోగపెట్టాలి అని, నేను 'అలవాటు' అన్నాను. అంటే ఒక పని చేసిన తరువాత, ఆ పని యొక్క ఎఫెక్ట్ మనసు మీద ఉండేటు వంటిదాన్ని మనవాళ్ళు 'వాసన' అన్నారు. కాఫీ త్రాగాము. ఊరికినే గ్లాసును అట్లా కడిగేసి ప్రక్కన పెట్టినా, మళ్ళీ వాసన చూస్తే ఆ కాఫీ యొక్క వాసన ఉంటుంది. అట్లాగే మనసనేటువంటి ఈ గ్లాసులోకి రకరకాల పదార్థాలు పడిపోతూ ఉంటాయి. వాటి యొక్క ఎఫెక్ట్ మాత్రం అట్లాగే ఉంటుంది. అందుకని దానికి 'వాసన' అని మనవాళ్ళు వేదాంతంలో పెట్టిన పేరు కూడా! అక్కడ పదార్థం ఉండదు, అక్కడ ఆ యాక్షన్ ఉండదు. దాని యొక్క ఎఫెక్ట్ మాత్రమే మిగిలివుంటుంది. ఆ ఎఫెక్ట్‌కి అనుగుణంగా మన మనసు వ్యవహరిస్తుంటుంది. ఇవే మనకు మామూలుగా వచ్చే ఆలోచనలు. కాఫీ అయిపోయిన తర్వాత (గ్లాసును) ఊరికినే టాప్ క్రిందపెట్టి కడిగేసిన తర్వాత వచ్చే వాసనల్లాంటివవి. కాఫీ వాసనలాంటివవి.

అది... 'వాసన' అనే పదం లేకుండా 'అలవాటు' అన్నాను. అలవాటు కూడా అంతేగా? అలవాటు అంటే... అలవాటు చేసుకునేటువంటి, మనసుకి అలవాటైనటువంటి ఒక ప్యాట్రన్, habit energy అంటాము.

**భక్తుడు :** అంటే ఈ వాసనలు నెక్స్ట్ బర్త్‌కు కూడా క్యారీ అవుతాయంటారా?

**గురువుగారు :** నెక్స్ట్ బర్త్ సంగతి మనకెందుకు ఇప్పుడు? ఈ బర్త్ గురించి ఆలోచించండి.

**భక్తుడు :** అంటే వాసన అనే పదాన్ని...

**గురువుగారు :** అది మనకు వద్దు. అది ఈ బర్త్‌కో, వచ్చే బర్త్‌కో! ఈ బర్త్‌లో ఇప్పుడు జరిగేటువంటివి కూడా అంతే.

**భక్తుడు :** కొన్ని నేచురల్‌గా వస్తుంటాయి సార్ అట్లా? దాని impact కూడా అలానే ఉంటుందా?

**గురువుగారు :** నేచురల్‌గా ఏదీ రాదు. అన్నీ, ఇటువంటివన్నీ ఏదో ఒక కారణం వల్లే వస్తాయి. ఇంకా కరెక్ట్‌గా చెప్పాలంటే, ఒరిజినల్‌గా ఉండేటువంటి మన మనసుని ఏ మాత్రం చలనం లేనటువంటి ఒక నీటి కొలను అనుకుందాం...





సిచ్యుయేషనేమో ఇలా ఉంది. ఎక్కడా సమానత్వం లేదు. ఎందుకుంటుంది? అని అన్నప్పుడు... ఇప్పుడు నా దగ్గర కూర్చున్నారు మీరందరూ. రేపు అందరూ ఎవరి ఊర్లకు వాళ్ళు వెళ్ళారు. మీరు వెళ్ళి కూర్చొన్న తర్వాత, మీ ఇంట్లో వాళ్ళెవరో అడిగారు మిమ్మల్ని, ఎట్లా జరిగిందని. లేదా మీరు కూర్చొని ఆలోచిస్తున్నారు. మొన్న ఇట్లా జరిగింది కదా, సార్ ఇలా చెప్పారు కదా, నేను ఇలా విన్నాను కదా అనుకున్నారు. అప్పుడు మీ మనసులో ఏమవుతుందో ఒక్కసారి ఆలోచించుకోండి. మీ మనసులో ఏం జరుగుతోంది? మీరు హైదరాబాదులోనో, బెంగుళూరులోనో ఎక్కడో ఉన్నారు. తిరువణ్ణామలైలో లేరు. కళ్ళు మూసుకోగానే, మీ మనసులో, ఇక్కడుండేటువంటి ఇంతమంది... ఈ ఇరవై, ముప్పై మంది మనుష్యులూ మీ మనసవుతుంది, ఒక్కసారి ఊహించుకుంటే. దాంట్లో మీరూ ఉన్నారు అక్కడ కూర్చొని, ఒక మూలన. **(ఇంకావుంది)** **– శ్రీబాబూజీ సత్సంగ భాషణాలు**

## శరత్ ప్రేమికుల హృదయ నివేదన... ఆరాధన

పూజ్య గురుదేవులు శ్రీబాబూజీ మహాసమాధి అనంతరం నుండి నవంబర్ మాసముకు ఒక ప్రత్యేక స్థానం వుంది. ఎందుకంటే ఈ నెలలో గురుదేవుల ఆరాధనా మహోత్సవాలు నవంబర్ 10వ తారీఖు నుండి 17వ తారీఖు వరకు జరుగుతాయి. బాబూజీనీ ప్రేమించే ఎంతోమంది గురుబంధువులు ఏదో ఒక తెలియని భావోద్వేగాన్ని మనస్సులలో నింపుకొని ఆ ఆరాధనా మహోత్సవాలకు సమాయత్తమవుతారు. బాబా పుణ్యతిథి అయిన విజయదశమి నుండే మన తలపులలో శ్రీబాబూజీ ఆరాధనా మహోత్సవాల గురించి ప్రిపరేషన్ జరుగుతూ వస్తుంది. చిరంజీవి సాయినాథుని శృతి చెప్పినట్లు Sri Babuji's Aradhana is Festival of Grace అంటే శ్రీబాబూజీ అనుగ్రహం పరిపూర్ణంగా అందరిపై వర్షించే పండుగ ఆరాధన. ఆ వారం రోజులు కూడా మనలో తెలియని ఒక ఉద్విగ్నత, ఆనందం ప్రేమతో కూడుకున్న భావనలు మన హృదయాన్ని ముంచెత్తుతాయి. ఆరాధన మొదలైన రోజున ఏడు రోజులు ఉన్నాయి కదా అని అనుకున్న మనకు చివరిరోజు వచ్చేసరికి అరే అప్పుడే అయిపోయిందా ఈ మహోత్సవం అని అనిపించక మానదు. షిర్డీ లాంటి పరమ పవిత్రమైన క్షేత్రంలో, శ్రీబాబూజీ వంటి సద్గురు సాన్నిధ్యంలో వారి ఆరాధనా మహోత్సవాలలో కాలగతిని మరచి మన మనస్సు పొందేటువంటి అనుభూతి, సర్వాన్నీ మరచి ఆ భగవంతునిలో లయమైన యోగుల, మహర్షుల స్థితి ఎంతో అల్పులమైన మనకు కూడా అవగతమవడం కేవలం ఆ సద్గురుమూర్తి కృపా విశేషమే. ఈ సంవత్సరం పదమూడవ ఆరాధనా మహోత్సవం



సమానత్వంలో కూడా, వాళ్ళు చెప్పినటువంటి దాని ప్రకారంగా ఇప్పుడు ఎక్కువమందికి అర్థం కావడంలేదు. వాళ్ళు చెప్పిన సమానత్వం ఎటువంటి సమానత్వం అనేది. దానివల్ల ఒక్కొక్కరు, ఒక్కొక్క రకంగా చేసి ఇప్పుడు ఏమయ్యాయో చూశాము. ఉన్న స్టేట్స్ ఏమైనాయో, కమ్యూనిస్ట్ స్టేట్స్ ఏమైనాయో. వాళ్ళ యొక్క కాన్సెప్ట్‌ను మార్చుకుంటూ రావలసిన పరిస్థితి వస్తోంది. వీటిలో ఏ దృష్ట్యా కావాలి? తర్వాత వీటన్నింటికీ మించి ఇంకో దృష్టి ఉంది. వీటన్నింటిని కూడానూ తెలుసుకునేదానికి మనకు means లేవు కనుక... "ఈ జగత్తు యొక్క రహస్యాన్ని నేను కనుక్కొన్నాను, నేను చూశాను, నేను ప్రత్యక్షంగా దర్శించి అనుభవించాను" అని చెప్పిన బాబాలాంటి మహాత్ముల యొక్క మాటలు, వాళ్ళ యొక్క దృష్టి ఒకటి. వీటిల్లో ఏ దృష్ట్యా మనం సమానత్వం గురించి ఆలోచించాలి? సృష్టి వైపు నుంచి చూస్తాము అంటే సమానత్వం ఎక్కడైనా ఉందా? రెండూ సమానంగా ఉండేటువంటివి సృష్టిలో చూపించండి. ముందు సృష్టి యొక్క తత్త్వాన్ని అర్థం చేసుకోవడం ఒకటి. ఎందుకు అనే ప్రశ్నకు సమాధానం మనకు లేదు. మీకు ఒక ముక్కు, రెండు కళ్ళు, రెండు చెవులు ఎందుకున్నాయి? ఏం, మనిషికి నాలుగు కళ్ళు ఎందుకు ఉండకూడదు? చెప్పండి సమాధానం.

**భక్తుడు :** అది అంతే.

**గురువుగారు :** ఎందుకని? రెండు కళ్ళే ఎందుకుండాలి? ఒక్క ముక్కే ఎందుకుండాలి? లేదూ, పోనీ ఎక్కడైనా ఒక సమానత్వం ఉన్నదా, ఏ పదార్థంలోనైనా సరే, సమానత్వం ఎక్కడైనా ఉన్నదా? చూశారా? ఉంటే ఒక ఉదాహరణ చెప్పండి. మన శరీరంలో ఉండే రెండు కణాలు సమానంగా ఉండవు. సమానంగా, అంతా ఒకే రకమైన మొక్కట్లతో అందరూ ఒకే పద్ధతిలో ఉంటే ఏమన్నా బాగుంటుందా? ఆలోచించండి. ఒకే రకమైన వంటతో మూడు రోజులు భోజనం కూడా చెయ్యలేరు మీరు, ఒకే కూరతో. కొంచెం వెరైటీ ఉంటే బాగుంటుంది కదండీ అనంటారు. మరి నాలుగు రోజుల భోజనానికే మనకు వెరైటీ కావాలే, మరి ఇంత సృష్టిలో ఎంత వెరైటీ ఉండాలి! అక్కడ నాలుగు రకాల కూరలేసుకొని, రోజుకో కూర తినడం అనేటువంటి వెరైటీని మనం ఎంజాయ్ చేస్తున్నాము. ఆ వెరైటీ మాత్రం మనకు అందంగా, ఒక అందమైన అనుభూతి క్రింద ఉన్నది. మరి సృష్టిలో ఉండేటువంటి ఈ వెరైటీ మాత్రం అందమైన అనుభూతి కాదూ, చేసినవాడికి! ఈ సృష్టినంతా అనుభవించేవాడు ఎట్లా అనుభవిస్తాడు? ఇది అనుభవించినటువంటి మహాత్ములు... దీనిని అర్థం చేసుకోవాలంటే ఒక్కటే. ఇక వేరే పద్ధతేమీ లేదు. ఎందుకు, ఎందుకు అనే ప్రశ్నేమీ లేదు. ఉండే





అంటే ఫస్ట్, మనం beginningలో suppose చేసుకోండి. దాంట్లో ఈ రకరకాల యాక్షన్స్ అనేటువంటి రాళ్ళేస్తూ పోతున్నాం... మనం చేసే ఆలోచనలు, మనం చేసే పనులు, ఇవన్నీ కూడా. ఇవి, ఒక్కొక్క రాయి పడ్డప్పుడు ఒక్కొక్క తరంగం సృష్టిస్తుంటుంది. నాలుగైదు రాళ్ళు వేసేశాము. నాలుగైదు రాళ్ళు నాలుగైదు తరంగాలొస్తాయి. ఏ ఏ తరంగం ఏ యొక్క రాయిదో... ఒక్క రాయి అయితే కనిపెట్టగలం. పది రాళ్ళు పడ్డాయనుకో... ఈ తరంగం వచ్చేటప్పటికి ఇంకో రాయి అక్కడ మూల పడుతుంది. దాని తరంగం వచ్చి ఈ తరంగాన్ని ఢీ కొట్టింది. ఢీకొని అక్కడ ఒక పెద్ద తరంగం తయారయ్యి, ఈ రెండూ కలిసి మళ్ళా ఇంకో తరంగం క్రింద పోతుంటాయి. ఈ లోపల మూడో రాయి, నాలుగో రాయి, ఐదో రాయి... ఇక్కడ ఐదు, ఆరు కాదు. కొన్ని వందల, వేల రాళ్ళు పడిపోయివున్నాయి ఈ మనస్సనే కొలనులో. వీటిల్లో ఏ తరంగం, ఏ రాయిది అని కనిపెట్టడం మనవల్ల కాదు. కొంతకాలం పోయేటప్పటికి ఏమవుతుందంటే ఏ రాయి అనేటువంటిది consensus అయిపోయి అది అలవాటులాగా మనకనిపిస్తుంది. దాని యొక్క సోర్స్ తెలియదు మనకు. ఈ ఆలోచన ఏ పని చేసినందువల్ల నాకొచ్చింది అనేటువంటి ఆ స్పృహ కోల్పోతుంది మనసు. ఈ లోపల ఒక పెద్ద బండరాయి పడుతుంది. పడేటప్పటికి ఈ చిన్న చిన్న తరంగాలంతా కూడా దాంట్లో కలసిపోయి కొట్టుకుపోతాయి. ఇవి మనకు పెద్ద సంఘటనల్లాగా emotional impact వచ్చేటువంటి సంఘటనలు.

ఇటువంటి సంఘటనలాగా సద్గురువు కూడా కావాలి. బాబా ఏమిటి? ఇన్ని రకాలుగా, చిన్న చిన్న తరంగాల్లో ఒక పెద్ద బండలాంటిదన్నమాట. ఈ బండ వల్ల మిగతా తరంగాలేమీ పోవు. ఈ తరంగంలో ఆ తరంగాలు కలసిపోతాయి. మనలో ఉండే వివిధమైనటువంటి కోరికలుగాని, మనలో ఉండేటువంటి సంస్కారాలుగాని, మనలో ఉండే శక్తియుక్తులుగాని, ఇవన్నీ కూడా ఈ 'బాబా' అనేటువంటి ఒక పెద్ద అలలో mingle అవ్వాలి. అప్పుడు సరిగ్గా... పెద్ద అల కాబట్టి త్వరగా ఒడ్డుకు చేరుతుంది, అవీ fulfil అవుతాయి. కాబట్టి మన కోరికలూ fulfil అవుతాయి. ఈ కోరికలు పోవు. ఇవన్నీ వదులుకుంటేనే మీకు పెద్ద తరంగం వస్తుందనుకోవడానికి లేదు. పెద్ద తరంగంలో ఇవన్నీ కొట్టుకుపోతాయి. కలసి కొట్టుకుపోతాయి.

**భక్తుడు :** అంటే... ఇవి నేచురల్‌గా కాదు, రొటీన్‌లో వస్తుంటాయని, అవి ఎక్కువగా పడుతుంటాయనీ అన్నారు. ఆ పడే రాళ్ళు చిన్నవి, బాబా రాయి పెద్దది అనే ఫీలింగ్ ఎలా రావాలి?



**గురువుగారు :** పెద్దదిగా ఉంటేనే సద్గురువైనట్టు లెక్క. అప్పుడే నిజంగా ఇవన్నీ కొట్టుకుపోయేది. ఈ పెద్దది చేసుకునేటువంటి ప్రయత్నమే ఇదంతా.

**భక్తుడు :** ఇవన్నీ అలవాటుగా కాదు సార్, లైఫ్‌లో చాలా నేచురల్‌గా వస్తాయి. కొన్ని మేము క్రియేట్ చేసుకున్నవి, కొన్ని ఎవరో క్రియేట్ చేసినవి. ఇవి overcome కావాలంటే బాబా రాయి పెద్ద రాయి కావడం ఒకటే మార్గమా సార్?

**గురువుగారు:** పెద్దరాయి కావడం.

**భక్తుడు :** లక్ష్యశుద్ధి లేకపోవడం వల్లనా?

**గురువుగారు :** లక్ష్యశుద్ధి లేకపోవడం... అటువంటి పదం వద్దు మనకు. రకరకాలైన కారణాల ద్వారా మన లక్ష్యం వైపు నుంచి మనం distract అవుతూ పోతుంటాం. distract అవకుండా చూసుకోవడం మనం చెయ్యాల్సింది. అది పెద్ద బండరాయి కాకపోవడంతో ఈ సమస్యంతా.

**భక్తుడు :** అదే సార్.

**గురువుగారు :** ఈ పెద్ద బండరాయిని చేసుకునే ప్రయత్నంలో మనం ఉండాలి. పెద్ద బండరాయి పడిపోయిందనుకోండి. ఇక మన ప్రయత్నం లేకుండానే వెళ్ళిపోతుంటాం, కొట్టుకుపోతాం.

**భక్తుడు :** బండరాయి పెద్దది పడిందిగాని, ఈ రాళ్ళు దీనికంటే ఇంకా పెద్దవవుతున్నాయి, సార్.

**గురువుగారు :** దానిని రెండు రకాలుగా విభజించవచ్చు. ఈ బండరాయి పడగానే ఏమవుతుంది? మిగతా వాటి యొక్క ఫోర్స్ అంతా కూడా ఇది resist చేస్తుంది. అందుకనే, నేను చెప్పినట్లు, ఈ రెండూ కూడా collide అయినపుడు పెద్ద అల వస్తుంది. ఈ పెద్ద అల వచ్చేటువంటి పొజిషన్‌లో ఉన్నాం మనం. అద్దైన తర్వాత ఏమవుతుంది? ఈ బండరాయి యొక్క ఎఫెక్ట్ వాటిల్లో merge అయిపోయిన తర్వాత, మళ్ళీ ఒడ్డుకు సాగడం మొదలుపెడుతుంది. అది నెక్స్ట్ జరగాల్సినటువంటిది. ఈ క్లాష్‌లో ఉండేటప్పుడు ఏది బండరాయి యొక్క ఇది, ఇది పెద్దదా, అది పెద్దదా అని రెండూ పోటీ పడుతుంటాయి. ఒకదాన్నొకటి రెసిస్ట్ చేస్తుంటుంది. ఈ రెసిస్టెన్సే మనకు కనిపించేది.

**భక్తుడు :** ఎప్పుడూ ఏదో ఒక డిస్ట్రబెన్స్... అసలు రాళ్ళు పడకుండా ఉండే స్టేజ్ అనేది ఇంపాజిబుల్ కదా గురువుగారు?

**గురువుగారు :** తప్పేం లేదు, పడినా కూడా. అసలు రాళ్ళు పడకూడదు... అందుకనే నేను చెప్పేది. మిగతా ఎవరికైనా ఈ ప్రపంచం, ఆధ్యాత్మికతకు అడ్డం అవుతుందేమోగానీ, సాయిభక్తుడికి మాత్రం అడ్డం కాదు. ఎందుకనంటే ఇవన్నీ దాంట్లో merge అయిపోతాయి కనుక. అవన్నీ





జన్మించి ఉన్నారు? ఇలా రకరకాలుగా ఎందుకున్నారు?

**గురువుగారు :** మీరడిగిన ప్రశ్నను మళ్ళా ఇంకొక్కసారి మీరే తరచి చూసుకోండి. ఫస్ట్ ఏమడిగారు? "భగవంతుని సృష్టిలో" అన్నారు. ఇది భగవంతుని సృష్టని మీకు తెలుసా? భగవంతుని సృష్టైతే, ఆయన సృష్టి చేశాడు కనుక ఉన్నాం ఇట్లా. భగవంతుని సృష్టిలో ఇట్లా ఒక్కొక్కరిగా పుట్టి అనంటే... మనం పుడుతున్నామా, భగవంతుడు సృష్టి చేస్తున్నాడా? భగవంతుడు సృష్టి చేస్తే, ఆయనకు అట్లా సృష్టి చేయాలని ఇష్టమొచ్చింది, చేశాడు. మనంగా పుట్టామంటారా, మీ ఇష్ట ప్రకారంగా అట్లా పుట్టాలనుకున్నారు, పుట్టారు. దాన్ని ఎవరిని అడుగుతారు? మీరు షావుకారుగా పుట్టాలనుకున్నారు, పుట్టారు. నేను పేదవాడిగా పుట్టాలనుకున్నాను, పుట్టాను. ఎలా, ఎలా జరుగుతుందది? భగవంతుడి సృష్టి అంటారా, అది ఆయన సృష్టి, అది ఆయనిష్టం. అంతేకదా? సృష్టి అనంటే ఆయనిష్టం. నేను సృష్టి అనీ చెప్పడం లేదు. మన ఇష్టప్రకారంగా పుట్టామనీ నేను చెప్పడం లేదు. ఇది జనరల్‌గా అందరూ మామూలుగా వేసుకునే ప్రశ్న, సామాన్యంగా. ఈ అసమానతలు ఎందుకున్నాయి? పేద వాళ్ళు, తక్కువవాళ్ళు ఎందుకున్నారు?

**భక్తుడు :** కుంటివాడెందుకు పుట్టాలి? అంటే కుంటివాడిగా పుట్టాలని ఎవరన్నా అనుకుంటారండీ?

**గురువుగారు :** ఎవరూ అనుకోరు. ఈ భిన్నత్వంలో ఉండటం అనేటువంటిది... దీనిని నాలుగు రకాలుగా ఆలోచించవచ్చు ఈ ప్రశ్నని. ఒకటి, divine justice. అంటే ఏమిటి? భగవంతుడు అనేవాడు ఒకడు ఉన్నాడు. వాడు ఒక ప్రెసిడెంట్‌లాగానో, ప్రైమ్ మినిష్టర్‌లాగానో ఉండి దీనినంతటినీ కూడా సృష్టి చేసి, దీనినంతా కూడానూ పరిపాలిస్తుండేటువంటివాడు. వాడు న్యాయం చేస్తున్నాడా, అన్యాయం చేస్తున్నాడా? అనేటువంటిది ఒక దృష్టి. అది భగవంతుడనేవాడు ఒకడున్నాడు, వాడు ఇదంతా సృష్టి చేసేశాడు అని తెలుసుకోవడం ఒకటి.

రెండవది, అసలు ఈ జగత్తు యొక్క తత్త్వం ఏమిటి? అసలు ఇదొక సృష్టా? భగవంతుడనే వాడు ఒకడు ఉన్నాడా? ఉంటే ఎట్లా ఉన్నాడు? ఈ సృష్టి యొక్క తత్త్వం ఏమిటి? అనే దృష్టిలో దీన్ని ఆలోచించడం ఇంకో పద్ధతి. మామూలుగా ఈ సమానతలు గురించి మాట్లాడేటువంటి వాళ్ళు ఆర్థిక సమానత్వం గురించి మాట్లాడుతారు, ఎక్కువమంది. ఈ కమ్యూనిస్ట్ ఐడియాలజీస్ అవన్నీ ఉన్నాయి. మార్క్స్, హేగల్, వీళ్ళు తయారుచేసిన సిద్ధాంతాలంతా కూడానూ ఆర్థికపరమైనటువంటివి. ఆర్థికంగా సమానంగా ఉంటే సరిపోతుంది, మనందరం సమానంగా ఉండాలి. ఈ ఆర్థిక



ఉంటూ, మళ్ళీ వాళ్ళు వాళ్ళ పాత పంథాలోనే నడుస్తూ ఉన్నారనుకోండి. అప్పుడు వాళ్ళు తప్పు చేసినట్లా? కరెక్ట్ చేసినట్లా? వాళ్ళకు ఒక పంథా అంటూ ఒకటుంది. ఆ పంథాలో ఉన్నా వాళ్ళకు ఉపయోగం జరగలేదు. వీడు బాబా పంథాలోకి వచ్చి, బాబా ద్వారా సహాయం పొంది, మళ్ళీ వాళ్ళ పంథా మార్చుకోకుండా పాత పంథాలోనే ఉన్నారనుకోండి, అప్పుడు వాళ్ళు ఏమి చేసినట్టు, కరెక్టేనా అది?

**గురువుగారు :** నెమ్మదిగా వస్తారు. ఇంకోసారి మళ్ళా వచ్చినప్పుడు, కాదు పని. అప్పుడు ఎందుకు కాలేదనే జిజ్ఞాస కలుగుతుంది. అప్పుడు మనం మార్చుకుంటాం.... ఇందాక నీకు ఉదాహరణ చెప్పాను కదా, బాబా మనకెందుకు పనులు చేస్తారు? ఒక పిల్లవాణ్ణి స్కూలుకు పంపించేటప్పుడు మనం... నీకు చాక్లెట్ కొనిస్తానురా, ఇదిగో, సరిగ్గాగాని నువ్వు నెల రోజులు స్కూలుకు పోతే నీకు నేను బట్టలు కొనిస్తాను, నీకు మూడు చక్రాల సైకిలు కొనిస్తాను, నిన్ను ఊటీకి నేను టూర్ తీసుకుపోతాను అని రకరకాలైన మిషలు పెడతాం వాడికి. ఎట్రాక్షన్స్ పెడతాం. వీటిని చూసుకొని చాక్లెట్ల కోసంగా వాడు స్కూలుకు పోతాడు రోజూ. వాడు వెళ్ళేది స్కూల్లో పాఠాలు నేర్చుకోవడానికి కాదు. చాక్లెట్ల కోసమే వెళతాడు. మనం ఈ చాక్లెట్లు అడిగే పిల్లల్లాంటివాళ్ళం. బాబా వచ్చి, నా అంతటివాడివికా నువ్వు అనంటే, "మాకొద్దులే. ముందు నాకు ఇదిగో ఈ ఉద్యోగం కావాలి, నాకిదిగో ఈ పదిలక్షలు కావాలి, నాకు ఈ కాంట్రాక్ట్ కావాలి, నాకు ఈ ప్రమోషన్ కావాలి" అనడుగుతాము మనం. మనక్కావలసింది ఈ చాక్లెట్లు. ఈ చాక్లెట్లు ఇస్తారాయన. ఎందుకని? మనల్ని నెమ్మదిగా అక్కడికి తీసుకుపోయేదానికి. ఒకసారిస్తారు, రెండుసార్లు ఇస్తారు. మూడోసారి చాక్లెట్లు తినేసి స్కూలుకు పోలేదనుకో పిల్లవాడు, ఏం చేస్తాం మనం? చాక్లెట్లు పాటికి చాక్లెట్లు తీసుకొని, వెళతాను నాన్నా, అని చెప్పి చాక్లెట్లు తీసుకొని, తినేసి, నేను పోనుపో అన్నాడనుకోండి... రెండుసార్లు చూస్తాం. మూడోసారి ఏమవుతుందంటే చాక్లెట్లు ఇవ్వం. చాక్లెట్లు ఇవ్వకపోయేటప్పటికి రెండు రోజులైన తర్వాత... నేను వెళతాను చాక్లెట్లిస్తే, నిజంగా నేను రోజూ వెళతాను అని చెప్పి, వెళతాడు. అదీ జరిగేది. ఇంకేంటయ్యా?

**భక్తుడు :** గురువుగారూ! భగవంతుని సృష్టిలో ఇన్ని విభేదాలు... కొందరు కుంటివాళ్ళుగా, గ్రుడ్డి వాళ్ళుగా, అవిటివాళ్ళుగా, కొందరు షావుకార్లుగా, కొందరు బీదవాళ్ళుగా, కొందరు పాపాత్ములుగా, అంటే దేవుడంటే ఎంచనివాళ్ళుగా, కొందరు దేవుడంటే భక్తి ఉండేటట్లుగా... ఇట్లా ఎందుకు





పోగొట్టుకోవాలి, ఈ ఆలోచనలన్నీ వదిలిపెట్టాలి... నేనెప్పుడూ మామూలుగా చెప్పే ఉదాహరణ... ఒకసారి, రమణమహర్షి దగ్గరకు ఒక భక్తుడు వచ్చాడట. ఒక భక్తురాలు... బాగా వేదాంత గ్రంథాలన్నీ చక్కగా చదివిందామె. వచ్చి కూర్చొని, "భగవాన్, నాకు ఇంకే కోరికలూ లేవు. నాకింకేమీ అవసరం లేదు. ఆ ముక్తినిచ్చేస్తే వెళ్ళిపోతాను" అన్నది.

"ఊ. సరి" అన్నారట. "అదే స్వామీ, నేను మళ్ళీ విన్నవించుకుంటున్నాను. ఆ ముక్తేదో ఇచ్చేస్తే వెళతాను. నాకింకేమీ అవసరం లేదు" అన్నది. "సరి, సరి" అన్నారట. కాసేపు కూర్చుంది, ఆమె పని అయిపోయినట్టుగా వెళ్ళిపోయింది.

ఆమె అట్లా గడప దాటింది, ఆయన పొట్టపట్టుకొని సోఫా మీద దొర్లుకుంటూ నవ్వుతున్నారట, పెద్దగా. ఆ చుట్టుప్రక్కలుండే వాళ్ళందరూ అడిగారట, "ఎందుకు భగవాన్, అట్లా నవ్వుతున్నారు?" అని. "ఆమె మాటలకు నవ్వొచ్చిందిలే" అన్నారట. "అదేంటి అట్లా అంటారే మీరు, మేమంతా వచ్చింది దానికే కదా" అన్నారట. అంటే ఆయనన్నారట... "ఏమీ అవసరం లేదు అనుకుంటే ఇక మిగిలేదే ముక్తి! ఇక నేను ఇచ్చేదేమిటి?" మనకు ఏమీ అవసరం లేదు, ముక్తి ఒక్కటే కావాలనేటువంటి స్థితిలో ఎవరమూ లేము. మనకు మిగతావన్నీ ఉన్నాయి, ఇవన్నీ కూడానూ నెరవేరాలి. ఇవన్నీ నెరవేరడం ఎట్లా నెరవేరాలి? బాబా అనేటువంటి గమ్యానికి అడ్డం లేకుండా మనకు నెరవేరాలి. మనవాళ్ళు అవ్వా కావాలి, బువ్వా కావాలి అన్నట్టు. అదీ మనతో వచ్చిన సమస్య. కాబట్టి ఆ రెండూ ఇచ్చేవారు బాబా.

**భక్తుడు :** ఇదే పెద్ద బండరాయి కావాలంటే ఎట్లా సార్? ఏం చేయాలి?

**గురువుగారు :** సద్గురువు పట్ల, బాబా పట్ల మనకు ప్రేమ పెరగాలి. ప్రేమే. బండరాయంటే ఏంటి? ప్రేమ! ఆయనే లోకం కావాలి. ఆయనే అన్నీ. ఇన్ని రకాలైన కోరికలని తీర్చేటువంటి సోర్స్ ఆయన కావాలి. ఆయన ద్వారానే మిగతా కోరికలు కూడా తీరుతాయి అనుకున్నప్పుడు... మిగతా కోరికలు తీరడమా, బాబానా, Baba versus desires అనేటువంటి సిచ్యుయేషన్ రాదు మనకు.

మనకు కోరికలు తీరడంలోనే... బాబానే అన్నారు, ఏ కోరిక తీరినా అది మనల్ని బాబా వైపుకే అడుగు వేయిస్తూ పోతుంటుంది. అందుకని బాబా యొక్క పద్ధతి ఏంటనంటే, ముందు మనలో ఉండేటువంటి ప్రాపంచికమైన కోరికలు తీరుస్తూ, ఈ fulfilment లో నుంచి, ఈ తీరడంలో నుంచి, మళ్ళా బాబా వైపుకు నడిపించుకుంటూ వెళ్ళిపోతారాయన. అలా నెమ్మదిగా ఆయనే



తీసుకువెళతారు. పెద్ద బండరాయి ఆయనే తయారుచేస్తారు. మనకు బాబా అనేది చిన్న రాయిగానే ఉంది. ఈ చిన్నరాయి, రెండింటికీ collide కాకుండా ఈ అలని, ఆ అలని రెండింటిని కలుపుకొని పెద్ద అల చేసుకుంటూ పోతారు. చేసుకుపోయి, ఈ చిన్నరాయితోనే పెద్ద బండరాయికి వచ్చినంత అల ఎఫెక్ట్ ఇస్తాడు. మనకు కావాల్సింది కూడా అదే. ఊ, ఇంకేంటయ్యా?

**భక్తుడు :** అట్లా చేయడానికి మనవైపు నుంచి మనమేదైనా ప్రయత్నం చెయ్యాలా?

**గురువుగారు :** మనవైపు నుంచి ఏమి చేయగలిగితే అది చెయ్యాలి. ఏమీ చెయ్యకుండా, మామూలు విషయాలలో కూడా ఏమీ చేయలేని స్థితిలో మనం ఉంటే ఇది కూడా చెయ్యలేం.

మీ పాపకు జబ్బు చేసింది, "బాబా ఉన్నారులే, అన్నీ బాబానే చూసుకుంటారులే, అన్నీ చేసేది బాబానే కదా, హాస్పిటల్‌కు కూడా తీసుకుపోను" అని కూర్చోగలిగితే బాబా చూసుకుంటారు. కాలేజీలో సీట్‌కు ఇబ్బంది అయింది. వెళ్ళి కరస్పాండెంట్‌ను కలవాలి అనేటువంటి ఇది లేకుండా, మనం ప్రయత్నం లేకుండా ఉంటే, బాబానే చూసుకుంటారనుకుంటే, మనమూ ఏం చెయ్యనక్కరలేదు. కానీ అవి మాత్రం చేస్తున్నామే! దీనికి మాత్రమేనా ఏమీ చెయ్యాల్సిన అవసరం లేకుండా వచ్చింది? నిజానికి చెప్పాలంటే ఏం చెయ్యాల్సిన అవసరంలేదు, అన్నింటికీ బాబానే చూసుకుంటారు. కానీ అట్లా ఉండగలుగుతున్నామా మనం? దీనికి మాత్రం మన అశ్రద్ధకి, మన సోమరితనానికి... అన్నీ బాబా చూసుకుంటారులే అనేటువంటి ముసుగొకటి తగిలించి నాటకాలాడుతున్నాం.

**భక్తుడు :** అది బాగా కన్వీనియెంట్‌గా ఉంది సార్.

**గురువుగారు :** ఆ, కన్వీనియెంట్.

**భక్తుడు :** సార్, ఒకడు సదుద్దేశ్యంతోనే ఇంకొకడికి భోజనం పెడుతూ ఉన్నాడనుకోండి. వాడు ఆ భోజనం తిని ఏదో పెద్ద కిరాతకుడయ్యాడు. పెట్టినవాడికి దానివల్ల బాధ్యతేమన్నా ఉంటుందాండీ?

**గురువుగారు :** ఏమీ ఉండదు.

**భక్తుడు :** వీడు భోజనం పెట్టడంవల్ల, ఒక కిరాతకుడికి పెట్టడంవల్ల...

**గురువుగారు :** ఏం లేదు. అందుకనే మనవాళ్ళు అన్నది. ఎవరికీ కూడానూ... కిరాతకుడికి, మంచివాడికి, ఇద్దరికీ పెట్టవద్దు భోజనం. నువ్వు పెట్టేటువంటి భోజనం బాబాకే! "అన్ని జీవుల్లోనూ ఉండేటువంటిది నేను, ఏ ప్రాణి ఆకలిగొన్నా అది నేను. నాకు పెడితే, ఆ ప్రాణి సంతోషిస్తే నేను సంతోషించినట్లే" అని బాబా అన్నారు కనుక దాన్ని మనసులో పెట్టుకొని మనం పెడితే మనకే





ప్రాబ్లెమ్ లేదు. మీరు పెట్టేది, "వ్యక్తికి కాదు, బాబాకి" అనుకున్నప్పుడు మీరు పెట్టేది ప్రతి ఒక్కటీ నైవేద్యమే అవుతుంది. అప్పుడు ఇంక ఏదీ మనకంటదు. ఏ అన్నదానమైనా ఆ ఉద్దేశ్యంతోనే చేయాలి.

అందుకనే even, మన ఇంటి ముందుకు వచ్చేటువంటి భిక్షగాడికి కూడా... భిక్ష వేసేటువంటివాడు, "వాడు పేదవాడు, పాపం వాడికి అన్నం లేదే" అనే భావంతో వెయ్యకూడదు. "కృష్ణార్పణమస్తు" అని వేసేవాడూ వెయ్యాలి, "కృష్ణార్పణమస్తు" అని, తీసుకునేవాడూ తీసుకోవాలి. ఇచ్చేవాడూ acknowledge చెయ్యకూడదు ఇవ్వడాన్ని, తీసుకునేవాడూ acknowledge చెయ్యకూడదు. అది సరైనటువంటిది... అది అన్నదానమనండి, భిక్ష అనండి, ఏమైనా అనండి. అప్పుడు భిక్ష, భిక్ష కాకుండా పోతుంది. అది సద్గురువుకు చేసినటువంటి భిక్ష, ఆయనకు పెట్టిన నైవేద్యమవుతుంది.

**భక్తుడు :** అంటే జాలితో వేస్తే అది...

**గురువుగారు :** జాలితో వేయకూడదసలు.

**భక్తుడు :** అది తెలియనప్పుడు, మరి?

**గురువుగారు :** ఊ.

**భక్తుడు :** తెలియనప్పుడు జాలితో వెయ్యడమే జరుగుతుంది కదా!

**గురువుగారు :** మంచిది. కొద్దిగా ఒక స్టెప్పు మంచిది. ఇది నెమ్మదిగా వాడిని ఆ స్థితికి తీసుకొనిపోతుంది.

**భక్తుడు :** పుణ్యం కొంచెం పెరుగుతుంది.

**గురువుగారు :** ఆ అలవాటు పెరుగుతుంది. ప్రక్కనవాడికి సహాయం చెయ్యాలి అనేటువంటి ఒక మంచి సంస్కారం మనసులో కలుగుతుంది. అది నెమ్మది నెమ్మదిగా వాడిని అందరిలో కూడానూ ఉండేటువంటి భగవతత్త్వాన్ని చూసేదానికి, బాబాను చూసేదానికి దోహదం చేస్తుంది.

**భక్తుడు :** అట్లా బాబా వాడికి ట్రీట్‌మెంట్ ఇచ్చుకుంటూ, తయారుచేసుకుంటూ తీసుకువెళతారా, సార్?

**గురువుగారు :** ఆయనే తీసుకువెళతారు.

**గురువుగారు :** కిటికీ తలుపులు తియ్యవయ్యా.. ఆ మెయిన్‌డోర్ కూడా... అది అవసరంలేదు. ఊఁ చాలు, చాలు. వాసనామయమైన మనసులాగా ఉంటేనూ రూము...

**భక్తుడు :** బాబా సహాయం పొంది, దాన్ని అనుభవించారు. ఏ రకంగానైనా సరే వాళ్ళు సుఖంగా